


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

19వ వసంతంలోకి ...

గ్రేటర్ హైదరాబాద్

సోమవారం 5 జనవరి 2026 పేజీలు 10


# మహనీయుడు బ్రెయిలీదే...

▶▶ అంధత్వాన్ని అవకాశంగా మార్చిన ఘనత ఆయనదే ▶▶ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: దివ్యాంగులకు అన్నలా తోడుగా ఉంటానని, అంధత్వాన్ని అవకాశంగా మార్చిన ఘనతకూడా కేవలం మహనీయుడు బ్రెయిలీదే అని రాష్ట్ర ఏస్సీ,ఎస్టీ,దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. లూయిస్ బ్రెయిలీ జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర దివ్యాంగుల సంక్షేమ శాఖ కార్యాలయంలో బ్రెయిలీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ లూయిస్ బ్రెయిలీ అంధులకు మాత్రమే కాదు, సమాజానికే వెలుగు చూపిన మహనీయుడని ఆయన కీర్తించారు. అంధత్వాన్ని శాపంగా కాకుండా అవకాశంగా మార్చిన వ్యక్తి బ్రెయిలీ అని, ఆయన ఒక వ్యక్తి కాదని, ఒక ఆలోచన,ఒక ఉద్యమని ఆయన చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం రెండు సంవత్సరాలు పూర్తి చేసుకుందని, తాను శాఖ బాధ్యతలు స్వీకరించి ఆరు నెలలు అవుతుందని, ఈ కాలంలో దివ్యాంగుల సమస్యలపై నిరంతరం దృష్టినిపెట్టి పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నానన్నారు. తాను ఒక మంత్రి మాత్రమేకానద,ఇ దివ్యాంగులకు అన్నలా తోడుగా నిలుస్తానని ఆయన తగిన భరోసా ఇచ్చారు. ప్రస్తుతం పదవ తరగత వరకే బ్రెయిలీ పుస్తకాలు అందుబాటులో ఉండడంతో మిగతా 2లో

## మౌలాలి దర్గా ఉర్సు ఉత్సవాలకు ఏర్పాట్లు చేయాలి

మౌలాలి దర్గాను సందర్శించిన మల్కాజిగిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి దర్గా ఉర్సు ఉత్సవాలు సందర్భంగా తగిన ఏర్పాట్లు చేయాలని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు ఆదేశాల మేరకు జీహెచ్ఎంసీ మల్కాజిగిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్, మౌలాలి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ గోపాల్ రావు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మౌలాలి దర్గా ప్రాంతాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు.

ఉర్సు సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు పారిశుద్ధ్యం, విద్యుత్, ముఖ్యంగా గుట్ట చుట్టూ వెయ్యి విద్యుత్ లైట్ల ఏర్పాటు, పారి శుద్ధ్యం, డ్రైనేజ్ వంటి మౌలిక వసతులను కల్పించాలని జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్, ఆయా విభాగాల అధికారులు, సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మిగతా 2లో



## సంక్రాంతికి ఊరెళ్ళుతున్నట్లయితే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వండి

▶▶ నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ ▶▶ విలువైన వస్తువులను ఇళ్లల్లో పెట్టి వెళ్లవద్దు...



సిటీబ్యూరో, మేజర్ న్యూస్‌: సంక్రాంతి పండుగను పురస్కరిం చుకుని సొంత ఊర్లకు వెళ్ళుతున్నవారు తప్పని సరిగ్గా సంబంధిత పోలీస్ స్టేషన్‌లో తమ పోలీసులకు తగిన సమాచారాన్ని అందించాలని హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ నగర ప్రజలకు ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. పండుగ సెలవుల్లో ఇళ్ళకు తాళాలు వేసి ఏక్కువ రోజులు బయటికివెళ్ళేవారు,వెళ్ళే ముందు తప్పనిసరిగ్గా స్థానిక పోలీసులకు తగిన సమాచారంను అందించాలని ఆయన కోరారు. ఈ మేరకు ఆయన "ఎక్స్" (ట్విటర్) వేదికగా నగరవాసులను అప్రమత్తం చేశారు. పండుగ వేళ చాలా మంది కుటుంబ సమేతంగా సొంత ఊర్లకు వెళ్ళుతుంటారని,ఇదే అదనంగా భావించి దొంగలు చోరీలకు పాల్పడే అవకాశం ఉందని,ప్రయాణానికి ముందే సమీపంలోని పోలీస్ స్టేషన్‌లోగాని,బీట్ ఆఫీసర్‌కుగాని తగిన సమాచారం ఇస్తే,పెట్రోలింగ్‌లో భాగంగ సిబ్బంది ఆయా ఇళ్లపై ప్రత్యేక నిఘాను ఉంచుతారని ఆయన తెలిపారు. ఇళ్ళకు తాళాలు వేసి వెళ్ళేటప్పుడు నగదు,బంగారం,ఇతర విలువైన వస్తువులను ఇంట్లో ఉంచరాదని,వాటిని బ్యాంకు లాకర్లలో,లేదా ఇతర సురక్షిత ప్రాంతాల్లో భద్రపరుచుకోవడం ఎంతో ఉత్తమమన్నారు. ఈ చిన్నపాటి జాగ్రత్తలు పాటించడంద్వారా చోరీలను నివారించినట్లు అవుతుందని, పండుగనుకూడా ప్రశాంతంగా జరుపుకోవచ్చున్నారు. ఆధునీక పోలీసింగ్ అంటే కేవలం నేరాలు జరిగిన తర్వాత స్పందించడం మాత్రమేకాదని, నేరాలను ముందుగానే నివారించడంకూడా అని ఆయన అభిప్రాయపడ్డారు. పండుగ సీజన్‌లో శాంతిభద్రతల పరిరక్షణకు,మీ ఇళ్ళ భద్రతకు పోలీస్ శాఖ కట్టుబడి ఉందని,ఇందుకు ప్రజల సహకారం ఎంతో అవసరమన్నారు. అత్యవసర సమయంలో వెంటనే దయల్ 100 అనే నెంబర్‌కు ఫోన్ కాల్ చేయాలని నగర పోలీస్ కమీషనర్ సూచించారు.

## సైబరాబాద్‌లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు...

371 మంది మందుబాబులు పట్టివేత





గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేశారు. ఈ డ్రైవ్‌లో భాగంగా మొత్తం 371 మందిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు. వీరిలో 255 ద్విచక్ర వాహనదారులు, 26 ఆటోలు, 85 కార్లు, 05 హెవీ వాహనదారులపై కేసులు నమోదయ్యాయి. బ్లడ్ ఆల్కహాల్ కాన్సన్ట్రేషన్ (బిఎసి) ఆధారంగా కేసులను వర్గీకరిస్తే 316 మంది 35 ఎం జీ/100 ఎం ఎల్ నుంచి 200 ఎంజీ/100 ఎంఎల్ మధ్య, 34 మంది 201 ఎంజీ/100 ఎం ఎల్ నుంచి 300 ఎంజీ/100 ఎంఎల్ మధ్య, 21 మంది 301 ఎంజీ/100 ఎం ఎల్ నుంచి 550 ఎంజీ/100 ఎంఎల్ మధ్య ఆల్కహాల్ సేవించి పట్టు బడ్డారు. మిగతా 2లో

# మహనీయుడు బ్రెయిలీదే...

**మొదటిపేజీ తరువాయి...** ఆనేక మంది దివ్యాంగ విద్యార్థుల చదువు మధ్యలోనే మానేస్తున్నారని, ఈ సమస్యపై ఇప్పటికే అధికారులతో చర్చలు జరిపామని, రానున్న రోజుల్లో ఇంటర్మీడియేట్‌తోపాటు డిగ్రీ స్థాయివరకు బ్రెయిలీ పుస్తకాలు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు తగిన చర్యలు చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. ఈ దిశగా త్వరలోనే జి.వో. జారీచేసి, దివ్యాంగ విద్యార్థులకు పూర్తి స్థాయిలో విద్యా అవకాశాలు కల్పిస్తామని, దివ్యాంగులు ఏదుర్కొంటున్న ప్రతి సమస్యలను తన పరిధిలో ఉన్న మేరకు వెంటనే పరిష్కరిస్తానని, తన పరిధిలో లేని అంశాలను సి.ఎం. రేవంత్‌రెడ్డితో చర్చించి, నూటికి నూరు శాతం కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. బ్రెయిలీ జయంతి వేడుకల్లో కరీంనగర్ జిల్లాకు చెందిన అంధ విద్యార్థులు ఆలపించిన పాటలు ప్రేక్షకులను ఎంతో విశేషంగా ఆకట్టుకున్నాయని, ప్రొఫెషనల్ గాయకుల స్థాయిలో విద్యార్థులు పాటలు పాడడం ఎంతో అభినందనీయమని, అంధ విద్యార్థులను ఈ దిశగా తీర్చిదిద్దడంలో ఎంతో కృషిచేసిన ఉపాధ్యాయులను ప్రత్యేకంగా రాష్ట్ర మంత్రి అభినందించారు. దివ్యాంగులకు సేవ చేయడం దేవుడు ఇచ్చిన గొప్ప వరంఅని,ఈ సేవ ద్వారా సమాజంలో నిజమైన మార్పు సాధ్యమవుతుందన్నారు. టీచింగ్,నాన్ టీచింగ్ స్టాఫ్‌కు సంబంధించిన సమస్యలు, ఉద్యోగ భద్రత,క్యాడ్ స్ట్రెంత్ అంశాలపై బోర్డు మీటింగ్‌లో చర్చించి,త్వరలోనే హక్కులకోసం పోరాటం చేస్తున్న వివిధ సంఘాలతో అధికారుల సమక్షంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి, సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ సందర్భంగా తొలిసారిగా బ్రెయిలీ లిపిలో రూపొందించిన 2026 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను రాష్ట్ర మంత్రి ప్రత్యేకంగా ఆవిష్కరించి,అంధ పాఠశాల విద్యార్థులకు సంగీత పరికరాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సహకార సంస్థ చైర్మన్ ముత్తినేని వీరయ్య,మహిళా,శిశు ,దివ్యాంగుల,వయో వృద్ధుల శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్,దివ్యాంగుల,వయో వృద్ధుల,ట్రాన్స్‌జెండర్ల సాధికారత శాఖ డైరెక్టర్ శైలజా తదితరులు పాల్గొన్నారు.

## మౌలాలి దర్గా ఉర్సు ఉత్సవాలకు ఏర్పాట్లు చేయాలి



**మొదటిపేజీ తరువాయి...** ఈ కార్యక్రమంలో మౌలాలి 186 డివిజన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ పోతుల వినోద్ యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెంకన్న, సలీమ్, షకీల్, హమీద్, ఫరూక్, మహమూద బేగం, సయ్యద్ పాల్గొన్నారు

## రిజర్వేషన్ల వర్గీకరణకు సనత్ నగర్ ముదిరాజ్ సంఘం భారీ బైక్ ర్యాలీ



సనత్ నగర్,మేజర్ న్యూస్: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రకటించిన కామారెడ్డి డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సనత్ నగర్ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.సనత్ నగర్ బస్టాండ్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీకి సంఘం అధ్యక్షులు విఠల్ మురళీ నాయకత్వం వహించగా తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షులు అంబటి చెన్నయ్య ముదిరాజ్ ముఖ్య ఆహ్వానితులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముదిరాజ్ కులస్తులను బీసీ డీ నుంచి ఏ కేటగిరీలోకి మారుస్తామని ఇచ్చిన హామీని ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు.గతంలో 2009లో దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఈ మార్పు చేస్తూ నిర్ణయం తీసుకున్నారని,అయితే తదనంతర పరిణామాల వల్ల అది నిలిచిపోయిందని గుర్తు చేస్తూ.. ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లోనే దీనిపై నిర్ణయం తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కుల బాంధవులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ నిరసనను తెలియజేశారు.కామారెడ్డిలో పార్టీ పెద్దలు ఇచ్చిన హామీ మేరకు జీవో ఎంఎస్ నంబర్ 15 (19/02/2009)ని పునరుద్ధరించాలని నేతలు స్పష్టం చేశారు.తమ న్యాయమైన డిమాండ్ నెరవేరే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు నాగరాజ్ ముదిరాజ్,తోట సంజయ్, ఫలహారబండి మధు,శివ,శంకర్, సాయి ప్రకాష్,సిర్మని నరేష్,సుధాకర్,రమేష్, జె.రాజుతో పాటు సలహాదారు గోనెల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సైబరాబాద్‌లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు...

**మొదటిపేజీ తరువాయి...** వీరందరినీ చట్టపరంగా కోర్టుకు హాజరుపరచనున్నట్లు సంబంధిత పోలీసులు అధికారులు తెలిపారు.మద్యం సేవించి డ్రైవింగ్ చేయటం తీవ్రమైన నేరమని సైబరాబాద్ పోలీసులు పునరుద్ఘాటించారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమైన, భారతీయ న్యాయ సంహిత 2023లోని సెక్షన్ 105 (కల్పబుల్ హోమిసైడ్ నాట్ అమౌంటింగ్ టు మర్డర్) కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ నేరానికి గరిష్ట శిక్ష 10 ఏళ్ల జైలు, జరిమానా విధించే అవకాశం ఉంది.గత వారం (29.12.202503.01.2026) లో మొత్తం 444 డ్రంక్ డ్రైవింగ్ కేసులను కోర్టులు పరిష్కరించాయి. వీరిలో 04 మందికి జరిమానా, జైలు శిక్ష, 20 మందికి జరిమానా, సోషల్ సర్వీస్,420 మందికి జరిమానా విధించబడినట్లు ట్రాఫిక్ పోలీస్ అధికారులు తెలిపారు.

## పార్టీ అభివృద్ధి కోసం అలుపులేకుండా కృషి చేస్తున్న ఎమ్మెల్సీ రాజు : కేసీఆర్



దుండిగల్ మేజర్ న్యూస్ : పార్టీ అభివృద్ధి కోసం అలుపులేకుండా నిరంతరాయంగా కృషి చేస్తూ, పార్టీ సిద్ధాంతాలను, లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి, పార్టీని మరింత బలోపేతం చేస్తున్నారని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. ఆదివారం మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు యువజన విభాగం అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ని గజ్వేల్ లోని ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కేపీ వివేకానందతో కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు.



ప్రజా సంక్షేమం కోసం పాటుపడే వ్యక్తి : కేటీఆర్

ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సంక్షేమానికి ఎల్లవేళలా పాటుపడే వ్యక్తి ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అని కేటీఆర్ కొనియాడారు. ఆదివారం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ ని వారి నివాసంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కలిసి పుష్పగుచ్చాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా కేటీఆర్ ఆయన్ని శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు జన్మదినం సందర్భంగా పార్టీ కార్యకర్తలు అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సేవా కార్యక్రమాలలో భాగంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. యువత స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి గంగుల కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదయ్య నగర్ అయ్యప్ప భక్త బృందాం 34వ మహా పడి పూజ ఎమ్మెల్యే, అసెంబ్లీలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్



సికింద్రాబాద్ మేజర్ న్యూస్ : ఆదయ్య అయ్యప్ప భక్తాబృందం 34వ మహా పడిపూజ నిర్వహించారు. ఈ మహా పడిపూజలు గురుస్వాములు మరియు అయ్యప్ప స్వాములు అయ్యప్ప నామ స్మరణతో మరియు శరణు ఘోషలతో మహా పడిపూజని ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ పూజలో ఆదయ్య నగర్ కాలనీవాసులు మరియు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అయ్యప్ప ఆశీస్సులు పొందారు.

## కుంట్లూరులో కేపీఎల్ సీజన్ 10 ముగింపు




హయత్ నగర్, మేజర్ న్యూస్: 15 రోజుగా హయత్ నగర్ సమీపంలోని కుంట్లూర్ గ్రామంలో కేపీఎల్ సీజన్ 10 క్రికెట్ లీగ్ నిర్వహిస్తున్నారు. ఆదివారం ఫైనల్ కావడంతో విజేతలకు అవార్డుల ప్రధానం చేశారు. ఇందులో ఫస్ట్ ప్లేస్ లో నిలిచిన వేదశ్రీ ఫౌండేషన్ బృందానికి పెద్ద అంబర్పేట్ మున్సిపల్ వైస్ చైర్మన్ సంపూర్ణ విజయ శేఖర్ రెడ్డి మొదటి బహుమతిగా రూ. లక్షను అందజేశారు. సెకండ్ ప్లేస్ లో నిలిచిన వజ్ర రైజర్స్ కు రూ. 50 వేలను బద్దం హరీష్ రెడ్డి బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా స్పాన్సర్స్ కి కేపీఎల్వేదశ్రీ ఫౌండేషన్ చైర్మన్ పడమటి సుమన్ రెడ్డి కమిటీ సభ్యు ధన్యవాదా తెలిపారు.

## నగర పోలీస్ కమీషనర్ చైనా మాంజామీద ప్రత్యేక నిఘా ఉంచి మూగ జంతువులను కాపాడాలి : సంఘ సేవకుడు త్రిమూర్తి పిళ్లెయ్



అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః ప్రతి ఏటా సంక్రాంతి పండుగకు 20 రోజుల ముందునుంచి జంట నగరాల్లో చైనా మాంజావల్ల ఆకాశంలో తిరిగే మూగ పక్షులు చైనా మాంజా బారినపడి తీవ్ర గాయాలకు గురిఅవుతున్నారని,వాహనాదారులుకూడా ఈ మాంజా బారిన పడి గాయాలకు గురిఅవుతున్నారని,చైనా మాంజాను విక్రయించేవారిమీద ఏకంగా పి.డి. యాక్టులు నమోదుచేసి కఠినంగా శిక్షించాలని నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్‌కు ప్రత్యేకంగా జంతు ప్రేమికుడు,ప్రముఖ సంఘ సేవకులు త్రిమూర్తి పిళ్లెయ్ ఓ ప్రకటనలో కోరారు. ఆదివారం నాంపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో త్రిమూర్తి పిళ్లెయ్ మాట్లాడుతూ గత ఏడాది చైనా మాంజావల్ల మూగ ప్రాణులుసైతం తీవ్ర గాయాల పాలయ్యావని,ఈ మాంజా ఎంతో ప్రమాదకరంగా ఉన్నందున, నగరంలో ఈ మాంజాను విక్రయించేవారిమీద ప్రత్యేక నిఘా ఉంచి, గాంజాను స్వాధీనం చేసుకోవాలని ఆయన కోరారు. ప్రమాదకరంగానున్న చైనా మాంజా బారినపడిన మూగ ప్రాణులకు మాంజా దెబ్బకు తీవ్రంగా రక్తంకారి మృతి చెందడం జరుగుతుందని ఆయన ఆవేదనను వ్యక్తంచేశారు. చైనా మాంజా మూగ ప్రాణుల,వాహనాదారులు పాలిట శాపంగా మారిందని, చైనా మాంజాపై నగర పోలీసులు ప్రత్యేకంగా పంజా విసిరి,మాంజా అమ్మకందారుల భరతం పట్టాలని త్రిమూర్తి పిళ్లెయ్ కోరారు.

## నివాసాలకు నష్టం వాటిల్లకుండా ఆర్ కెపురం

### ఆర్ ఓబీ నిర్మాణం : ఎంపీ ఈటల రాజేందర్ భరోసా

మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : నేరేడ్‌మెట్ డివిజన్ పరిధిలోని ఆర్.కె. పురం పల్లవి విల్లాస్ అపార్ట్‌మెంట్స్, ఆఫీసర్స్ కాలనీ లలో నివాసాలకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా ఆర్ కెపురం ఆర్ ఓబీ నిర్మాణం చేపట్టేలా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించనున్నట్లు మల్కాజి గిరి ఎంపీ ఈటల రాజేందర్ తెలిపారు. ఆర్. కె. పురం పల్లవి విల్లాస్ అపార్ట్‌మెంట్స్, ఆఫీసర్స్ కాలనీ సభ్యుల అభ్యర్థన మేరకు ఆదివారం మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, స్థానిక కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి తో కలిసి ఆయా కాలనీలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ వారి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ... ఆర్.కె.పురం ఆర్ఓబీ బ్యూటిఫికేషన్ పనుల నేపథ్యంలో అపార్ట్‌మెంట్స్‌తో పాటు పరిసర కాలనీల్లోని కొన్ని ఇళ్లపై కూడా రోడ్డు విస్తరణ ప్రభావం పడే అవకాశం ఉండటంతో, ఇక్కడు న్న వారి పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించేం దుకు కాలనీలో పర్యటించామని తెలిపారు. ఆర్ ఓబీ నిర్మాణం సమయంలో స్థానికులు, అపార్ట్ మెంట్ నివాసితులకు ఎలాంటి ఇబ్బం దులు ఏర్పడకుండా అవసరమైన అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. అలాగే, ఇక్కడ నివసిస్తున్న సీనియర్ సిటిజన్లు, మాజీ సైనికులను దృష్టిలో పెట్టుకొని, ఎవరికి కూడా ఎలాంటి నష్టం కలగకుండా చూస్తామని ఎంపీ ఈటల రాజేందర్ భరోసానిచ్చారు.

### నిరుపేద విధ్యార్థులకు కృష్ణ గోపాల్ సేవా సమితి అల్పాహారం వితరణ




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా ఆదివారం కృష్ణ గోపాల్ సేవా సమితి వారు నిరుపేద పిల్లలకు అల్పాహారం పంపిణీ చేశారు. ఆకలితో ఉన్న వారిని ఆదుకోవాలన్న సంకల్పంతో ప్రతి రోజు ఏదో ఒక ప్రాంతంలో అల్పాహారం పంపిణీ కార్యక్రమం చేపడుతున్నామని ఈ సందర్భంగా సేవా సమితి అధ్యక్షులు కపిల్‌కుమార్ అగర్వాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు నరోత్తమ్‌కుమార్, కార్యదర్శి సచిన్ అగర్వాల్, కోశాధికారి కుష్ అగర్వాల్, జాయింట్ సెక్రటరీ మనోజ్‌గుప్తా, ఈసి సభ్యులు సునీ, సురేష్, మురళి, కుశాల్, ఫణి, సాయి, సంజయ్ ధన్నావత్ పాల్గొన్నారు.

### జనప్రియ హోమ్స్ అసోసియేషన్ నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం డివిజన్ పరిధిలోని జనప్రియ హోమ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం (2026) క్యాలెండర్‌ను ఆదివారం ఆవిష్కరించారు. కాలనీ కార్యవర్గ సభ్యులతో కలిసి మాజీ కౌన్సిలర్ పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్‌ను క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు ఎస్. పవన్‌కుమార్‌గుప్తా, ఉపాధ్యక్షులు కె. విఠల్‌రావు, వి. దుర్గాప్రసాద్‌రావు, జనరల్ సెక్రటరీ సుధీంద్ర కులకర్ణి, ఫైనాన్స్ సెక్రటరీ యన్. వినయ్‌కుమార్, జాయింట్ సెక్రటరీ సిహెచ్. వెంకటేశ్వర్లు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్ఎస్ఆర్ఎన్వియం శాస్త్రి, ఆర్గనైజింగ్ సెక్రటరీ యం. వనజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంధుల అక్షరప్రధాత లూయిస్ బ్రెయిలీ!




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : వికలాంగుల హక్కులకు కేంద్రప్రభుత్వం తిలోదకాలు ఇస్తుందని,పెన్షన్ పెంచకుండా వికలాంగులను రాష్ట్రప్రభుత్వం కూడా మోసం చేస్తుందని సీపీఎం కేంద్రకమిటీ సభ్యురాలు టి.జ్యోతి, ఎన్‌పీఆర్‌డీ ప్రదానకార్యదర్శి యం. అడివయ్యలు పేర్కొన్నారు. అంధుల అక్షర ప్రధాత లూయిస్ బ్రెయిలీ 217వ జయంతి బాగ్‌లింగంపల్లి ఎస్వీకేలో జెరిగింది.కేంద్రప్రభుత్వ విధానాలు వికలాంగులపై ప్రభావం -అంశంపై సెమినార్ జరిగింది. ఆర్.వెంకటేశ్,రాజు, చంద్రమోహన్, సుల్తాన్ రమేశ్, పి.శశికళ, షైన్‌బేగం, మల్లేష్,నర్సింగ్, దీపిక, శివ-తదితరులు ఈ సెమినార్‌లో పాల్గొన్నారు.

## వనస్థలిపురం లోటస్‌ల్యాప్ పబ్లిక్ స్కూల్‌లో జాతీయ యువ పార్లమెంట్

### ఆకట్టుకున్న విద్యార్థుల చర్చా కార్యక్రమం






వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురంలోని లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ లో జనవరి 4వ తేదీ జాతీయ యువ పార్లమెంట్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో 9, 10 తరగతి విధ్యార్థులు పాల్గొని ప్రజాస్వామ్య విధానాలు, పార్లమెంటరీ ప్రక్రియలపై ప్రత్యక్ష అనుభవాన్ని పొందారు. విధ్యార్థులు పార్లమెంట్ సభ్యులు, మంత్రుల పాత్రలను పోషించి ఆత్మ విశ్వాసంతో, క్రమశిక్షనతో గౌరవప్రదమైన పార్లమెంటరీ మర్యాదలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం సమకీలనీ సమస్యలపై విధ్యార్థులకు లోతైన అవగాహన కల్పించింది. ఈ కార్యక్రమంలో విధ్యార్థులు అనేన ముఖ్యమైన జాతీయ అంశాలపై చర్చించారు. జాతీయ విధ్యా విధానం (ఎన్ఇపి) దానిలోని ప్రధాన అంశాలు, ఇండిగో విమాన సంక్షోభం, ఆపరేషన్ సింధూర్, మణిపూర్ హింస తదితర అంశాలపై చర్చ జరిగింది. అదే విధంగా మహిళలు, పిల్లల సంక్షేమం, భారత రైల్వే ఆధునీకరణ బధ్రతపై కూడా చర్చ ప్రేక్షకులను ఆకర్షించింది. ఈ చర్చలు సమగ్ర పరిశోదనతో కూడి విధ్యార్థుల సామాజిక బాధ్యతాభావాన్ని ప్రతిబింబించాయి. ఈ కార్యక్రమానికి స్థానిక కార్పోరేటర్లు రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి, కొప్పుల నర్సింహ్మారెడ్డి ముఖ్య అతిధులుగా హాజరై విధ్యార్థుల పరిపక్వత, జాతీయ అంశాలపై వారి అవగాహనను ప్రశంశించారు. ఈ విధ్యార్థులు భవిష్యత్తులోగొప్ప నాయకులుగా ఎదిగి ప్రజాస్వామ్య ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని ప్రోత్సహించారు. పాఠశాల డైరెక్టర్ మంజులారెడ్డి మాట్లాడుతూ విధ్యార్థుల ప్రదర్శనపై గర్వం వ్యక్తం చేశారు. పాఠశాల చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ తరగతి గదిలో నేర్చుకున్న జ్ఞానాన్ని నిజ జీవితంలో అనుసంధానించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. లోటస్‌ల్యాప్ విధ్యార్థులు ఇటువంటి అసెంబ్లీ సమావేశాలను ప్రత్యక్షంగా వీక్షించారని, అంతేకాక ఎల్వియం 3 – యం 6 ప్రయోగాన్ని కూడా ప్రత్యక్షంగా వీక్షించడం శ్రీహరికోటను సందర్శించారని తెలిపారు. లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ విలువల అధారిత విద్య నాయకత్వ వికాసం, దేశభక్తి భావనతో కూడిన పౌరులను తీర్చిదిద్దడంలో నిబద్ధతను మరోసారి చాటి చెప్పిందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ప్రిన్సిపాల్ మహాలక్ష్మి, జోనల్ ప్రిన్సిపాల్ ఉషాకిరణ్, అకడమిక్ కో ఆర్డినేటర్ శ్రీ లక్ష్మి, సోషల్ టీచర్ అజయ్, సిబ్బందిని చైర్మన్ ప్రశంసించారు. విధ్యార్థులు మంచి పౌరులుగా ఎదగాలంటే తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని ఈ సందర్బంగా చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు.

## ఘనంగా 'మర్రి సావిత్రీదేవి' 101జయంతి వేడుకలు!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : ఉమ్మడి ఏపీ మాజీ ముఖ్యమంత్రి డా. మర్రిచెన్నారెడ్డి సతీమణి సావిత్రీదేవి 101వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సావిత్రిదేవి విగ్రహానికి పూలమాలలు వేసి ఆమె స్ఫూర్తిని సంస్మరించుకుని ఘన నివాళులు అర్పించారు. సీఎస్ఆర్ మెమోరియల్ ఫౌండేషన్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది.డా. మర్రి చెన్నారెడ్డి మనవడు కే.కృష్ణారెడ్డి(స్వామి విద్యార్థి ఎంబీఏ 1992-94 బ్యాచ్ విద్యార్థి) ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.డా.మర్రిచెన్నారెడ్డి మెమోరియల్ రాక్ గార్డెన్ (ఇందిరాపార్కు)లో నిర్వహించారు. 'సాయి ఆనందం' శీర్షికన నగరంలోని వివిధ సాయిసేవాసమితి భ క్తి బృందాలు పాల్గొన్నాయి. తార్నాక, కుషాయిగూడ,నాగారం ..ప్రాంతాల నుండి సాయిభక్తులు పాల్గొన్నారు. వీరికి లెమన్ స్పూన్, బుక్ ఆన్ హెడ్, మ్యూజికల్ ఛైర్స్ పోటీలను నిర్వహించారు.క్యారమ్స్, చెస్, దాడి తదితర ఆటలను ఆడి వయోవృద్ధులు ఆనందం వ్యక్తం చేసారు. పోటీలో విజేతలకు బహుమతులను అందజేసారు. సత్యసాయిబాబాతో తమ అనుబంధాన్ని సాయిసేవకులు పంచు కున్నారు. ప్రసంగించారు. సత్యసాయిసేవా కార్యక్రమాల ఫోటో ఎగ్జిబిషన్‌ను ఏర్పాటుచేసారు.భక్తులకు అన్నదానం నిర్వహించారు.పీవీ సుబ్రహ్మణ్యం, మీనాక్షిదేవి, ఐజీ దొర, వాసుదేవరావు తదితరులు అతిథులుగా పాల్గొన్నారు.

## సావిత్రి భాయి పూలే పురస్కారం అందుకున్న ఎస్.ఆర్.ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు

- పురస్కారం అందజేసిన సావిత్రి భాయి ఎడ్యుకేషనల్ ఛారిటబుల్ ట్రస్ట్
- పురస్కారం ద్వారా మరింత బాధ్యత పెరిగిందన్న యస్.ఆర్.ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రామచంద్రరావు




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃసమాజ హితం కోరుతు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు తమ వంతు సమాజ సేవ చేస్తున్న సియాతమ్మ, రంగనాయకమ్మ, రామచంద్రరావు (యస్.ఆర్.ఆర్) ఛారిటబుల్ ట్రస్ట్ కు సావిత్రి భాయి ఎడ్యుకేషనల్ ఛారిటబుల్ ట్రస్ట్ పురస్కారం అందింది, శనివారం రాత్రి రవీంధ్రభారతిలో తెలంగాణ శరీర అవయవదాతల సంఘం, సావిత్రి భాయి ఎడ్యుకేషనల్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన సావిత్రి బాయి పూలే జయంతి సభ కార్యక్రమం సందర్భంగా పలువురు సామాజిక సేవకులకు మెమొంటోలు, పురస్కారాలు అంద జేశారు. అందులో భాగంగా సమాజ హితం కోరుతు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న యస్.ఆర్.ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ సేవలను గుర్తించి విశిష్ట పురస్కారం అందజేశారు. సంఘం అధ్యక్షురాలు కె. భారతి నిర్వహణలో ట్రస్ట్ చైర్ పర్సన్ గూడూరు సీతామహాలక్ష్మి లు యస్.ఆర్.ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ యస్. రామచంద్రరావు, సెక్రటరీ విజయలక్ష్మి, కోశాధికారి శోభలకు పురస్కారం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ పురస్కారంతో మా ట్రస్ట్‌పై మరింత బాధ్యత పెరిగిందని, భవిష్యత్తులో తమ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తామన్నారు. తమ సేవలను గుర్తించి పురస్కారం అందజేసిన శరీర అవయవ దాతల సంఘం, సావిత్రి భాయి ఎడ్యుకేషనల్ ఛారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు కె. భారతి, గూడూరు సీతామమలక్ష్మిలకు ఈ సందర్భంగా రామచంద్రరావు కృతజ్ఞతలు తెలిపారు.

## బాలల సంక్రాంతి సంబరాలు!! : విజయమాధవి కిషోర్



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : విజయమాధవి సేవా సాంస్కృతిక అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షురాలు విజయమాధవి కిషోర్, విధిసాయిజ(నాట్యగురువు) ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు.తెలంగాణ శాసన సభ తొలి స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పీవీ సుబ్రహ్మణ్య వర్మ, అనుప్రసాద్(హెల్త్,ఫిట్‌నెస్ ట్రైనర్),కీర్తి,డా.రాజేంద్ర,ఆర్.కార్తికేయ(టీమీ, మూవీ హీరో), కే.హరి(మూవీ హీరో)డా.మండల నాగరాజు అతిథులుగా హాజరయ్యారు. డా.జే.శ్రీకృష్ణ,డా.విమల నీలం, హర్షిత పరవస్తు, ఎం.కిరణ్మయి,శివజ్యోతి, సింధూరి దేవి, మైథిలి దినకర్,శాంతి చౌదరి,అనుపోజు గుణశ్రీ, పూర్ణిమ-నాట్యగురువులను సత్కరించారు. వీరి శిష్యబృందం ప్రదర్శించిన నాట్యప్రదర్శనలు అలరించాయి. తమకు అవకాశం కల్పించిన కార్యక్రమ నిర్వాహకురాలు విజయమాధవి కిషోర్, విధిసాయిజలకు కృతజ్ఞతలు తెలిపారు!

# తెలంగాణ అస్తిత్వ మూలాలపై లోతైన అధ్యయనం జరగాలి

## కట్టా శేఖర్ రెడ్డి రచించిన తెలంగాణ చరిత్ర మూలాలు పుస్తకావిష్కరణ




రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 4 : తెలంగాణ అస్తిత్వ మూలాలపై లోతైన అధ్యయనం జరగాల్సిన అవసరం ఎంతైనా ఉందని సీనియర్ సంపాదకుడు కే. రామచంద్ర మూర్తి అన్నారు. సమాచార హక్కు చట్టం మాజీ కమిషనర్ కట్టా శేఖర్ రెడ్డి రచించిన తెలంగాణ చరిత్ర మూలాలు పుస్తకావిష్కరణ సభ రవీంద్ర భారతిలోని నా పైడి జయరాజ్ సమావేశ మందిరంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కే. రామచంద్రమూర్తి పాల్గొని పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కట్టా శేఖర్ రెడ్డి తెలంగాణ మూలాలపై పరిశోధన చేసి పుస్తక రూపంలో తీసుకొచ్చారని పేర్కొన్నారు. లోతైన అధ్యయనం జరిగితే కొత్త ఆధారాలు దొరుకుతాయని తెలిపారు. తెలంగాణ అస్తిత్వంపై అధ్యయనం చేసి మరిన్ని పుస్తకాలు రచించి చరిత్ర సృష్టించాలన్నారు .
అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీ వైస్ ఛాన్స్ లర్, ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి మాట్లాడుతూ.. ఆదికవి నన్నయ్య కు ముందు తెలుగు లేదని చెప్పే ప్రయత్నం చేశారని తెలిపారు. తెలుగు భాషనే తెలంగాణ భాష అని వివరించారు. ఆదిపత్య పోరులో తెలంగాణకు అన్యాయం జరిగిందన్నారు. కట్ట శేఖర్ రెడ్డి రచించిన పుస్తకం తెలంగాణకు మూలం అని స్పష్టం చేశారు. చరిత్రను తిరిగి రాసినప్పుడే చారిత్రక రుణాన్ని తీర్చుకోగలమన్నారు. తెలంగాణ మూలలపై యూనివర్సిటీలు, తెలంగాణ రాష్ట్రంలో తెలుగు శాఖలు ముందుకు వచ్చి పరిశోధన చేయాల్సిన అవసరం ఉందన్నారు. సీనియర్ సంపదకుడు
అల్లం నారాయణ మాట్లాడుతూ.. పాత్రికేయ రంగంలో 2010లో చరిత్ర సృష్టించామని తెలిపారు. తెలంగాణ అభిమానంతో పత్రికను స్థాపించి విజయవంతంగా నడిపించిన ఘనత తమకే దక్కిందన్నారు . తెలంగాణ ఏర్పడిన తర్వాత తెలంగాణ చరిత్ర, భాష పై అధ్యయనం జరగలేదన్నారు. కట్ట శేఖర్ రెడ్డి లోతైన పరిశోధనలు చేసి పుస్తకం రాశారని కొనియాడారు. ప్రముఖ రచయిత, సీనియర్ జర్నలిస్ట్ కే. శ్రీనివాస్ మాట్లాడుతూ.. తెలంగాణ మూలాలను తెలుసుకోవడానికి తెలంగాణ చరిత్ర మూలాలు పుస్తకం ఆసక్తి అభిరుచిని పెంచడానికి ఉపయోగపడుతుందన్నారు. పుస్తకం కేవలం పరిమాణాత్మకం కాదని, గుణాత్మకమైన విషయమన్నారు . భాషా సాహిత్యాభిమానులకు, చరిత్రాభిమానులకు పండగవంటి పుస్తకమని కొనియాడారు. తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరి గౌరీ శంకర్, సంపదకుడు వదెల్లి మురళి, దిశ సంపాదకుడు మార్కండేయ , కోవెల సంతోష్ కుమార్, మాజీమంత్రి జగదీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని దుండిగల్‌కు మార్చాలని ఎమ్మెల్యేకి వినతి



దుండిగల్ మేజర్ న్యూస్ : బిఆర్ఎస్ నాయకులు పలువురు ఆదివారం దుండిగల్ మాజీ కౌన్సిలర్ జక్కుల కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని వారి కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా సూరారం చౌరస్తాలోని అద్దె భవనంలో పనిచేస్తున్న కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని దుండిగల్ కు మార్చాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూరారం చౌరస్తాలోని కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్టర్ కార్యాలయానికి అనేకమంది తమ పనుల నిమిత్తం రాకపోకలు సాగిస్తుండడం వల్ల తీవ్ర ట్రాఫిక్ రద్దీ ఎదురవుతుందని వాహనాలు పార్కింగ్ చేసే సదుపాయం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అంతేకాక కార్యాలయం చిన్న స్థలంలో ఉండడం కారణంగా ప్రజలు వేచి ఉండడానికి తగిన సదుపాయం లేదని, వెంటనే దుండిగల్ మున్సిపల్ కార్యాలయం పక్కన ఉన్న భవనానికి సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని మార్చినట్లయితే ట్రాఫిక్ రద్దీతోపాటు వాహనాల పార్కింగ్ కు విశాలవంతమైన స్థలం ఉండడంతో పాటు అన్ని ప్రభుత్వ సేవలు ఒకే చోట లభించే ఇంటిగ్రేటెడ్ కార్యాలయ సముదాయం ఏర్పాటు అవుతుందన్నారు. దీనిపై స్పందించిన బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ నాయకులు మురళి యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, అరుణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



### సంసద్ ఖేల్ మహోత్సవం పోటీల్లో పాల్గొనాలి -రవి ప్రసాద్ గౌడ్, బీజేపీ

సీతాఫలమండి, మేజర్ న్యూస్: కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ సంసద్ ఖేల్ మహోత్సవం క్రీడా పోటీలలో పాల్గొన్నందుకు అర్హులైన వారి నుండి నమోదు చేయు కార్యక్రమము ఆదివారం రోజున బౌద్ధనగర్ డివిజన్ రవి ప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో వారాసిగూడ చౌరస్తా-పార్సిగుట్ట అశోక్ నగర్‌లో క్రీడాకారుల నుండి స్వీకరించారు.

# రక్త దానం ప్రాణదానంతో సమానం - రక్త దాతలే నిజమైన హీరోలు

## చేపూరి శంకర్ సేవా కార్యక్రమాలను అభినందించిన కొలిశెట్టి సంజయ్‌కుమార్




వనస్థలిపురం, మేజర్ న్యూస్ః రక్త దానం ప్రాణ దానంతో సమానం, నేటి సమాజంలో రక్త దాతలే నిజమైన హీరోలు అని స్పూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్ కుమార్ అన్నారు. తలసీమియా బాధితుల సంక్షేమ కోసం సామాజిక సేవా కార్యకుమాలలో భాగంగా విరివిగా రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేస్తున్న సామాజిక కార్యకర్త చేపూరి శంకర్ సేవా కార్యక్రమాలు హర్షణీ యమని ఆయన కొనియాడారు. మదర్‌థెరిస్సా చారిటబుల్ సొసైటీ అధ్యక్షులు చేపూరి శంకర్ ఆధ్వర్యంలో వైదేహినగర్‌లో ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరం కార్యక్రమంలో సంజయ్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సామాజిక కార్యకర్త చేపూరి శంకర్ ఆద్వర్యంలో గత సంవత్సరం 7 మెగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం గొప్ప విషయమన్నారు. ఈ సంవత్సరం కూడా మరెన్నో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి తలసీమియా బాధితులకు అండగా నిలవాలని కోరారు. మదర్ తెరిస్సా ఛారిటబుల్ సొసైటీ అధ్యక్షులు చేపూరి శంకర్ మాట్లాడుతూ తలసేమియా బాధితుల కోసం రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేసి రక్తం సేకరించి రెడ్ క్రాస్ సొసైటీకి అందజేస్తున్నామన్నారు. దేశంలో రోజుకు 12 వేల మంది తలసేమియా బాధజతులు మరణిస్తున్నారని,వారి ప్రాణాలు కాపాడడానికి యువత ముందుకు వచ్చి రక్తదానం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేమ్స్ రిటైర్డ్ సీనియర్ సెక్రటేరియట్ అసిస్టెంట్ యాదయ్య, రిటైర్డ్ నాగర్‌కర్నూల్ సివిల్ సప్లై డిస్ట్రిక్ మేనేజర్ కె. బాలరాజ్, డిహెచ్ఎమ్‌సి అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి. కృష్ణ, , మాజీ జనరల్ మేనేజర్ మదర్ డైరీ అజయ్‌కుమార్, ఐఎఫ్ఎల్ మేనేజర్ ముల్క ప్రశాంత్, ఎల్బీనగర్‌కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్ బోడ రాజశేఖర్, గెల్డెన్ ఫీట్ డెవలపర్స్ మేనేజింగ్ డైరెక్టర్ లగ్గోని శ్రీధర్‌గౌడ్, కొటక్ మహేంద్ర బ్యాంక్ రిటైర్డ్ వి. సుబ్రహ్మణ్యం, రెడ్ క్రాస్ తలసేమియా డాక్టర్ రామసుబ్బారెడ్డి, చేపూరి సునీత, గంజి వెంకటేశం, కార్తీక్, సందీప్, మోకావంశీ, బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.



# క్రీడలతో మానసిక, శారీరక ధృఢత్వం

## బ్యాట్మెంటన్ టైటిల్ ఆట ప్రారంభోత్సవంలో గద్దె విజయ్‌నేత



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ సచివాలయనగర్ కాలనీలోని 8వి రోడ్‌లో ఉన్న ఇందిరాగాంధీ ఇండోర్ స్టేడియంలో ఆదివారం వనస్థలిపురం 2026 బ్యాట్మెంటన్ టైటిల్ ఆటను బిఎన్‌రెడ్డిగర్ డివిజన్ టిడిపి అధ్యక్షుడు, కంటెస్టెడ్ కార్పొరేటర్ గద్దె విజయ్‌నేత ప్రారంభించారు. ఈ పోటీలో సచివాలయనగర్ కాలనీ పరిసర ప్రాంత వాసులు పాల్గొనగా పోటీలో విజత లుగా నిలిచిన ప్లేయర్స్‌కు విజయ్‌నేత చేతుల మీదుగా మెమొంటోలు అందజేశారు. ఈ సందర్భంగా విజయ్‌నేత మాట్లాడుతూ నేటి ఉరుకుల పరుగుల జీవితంలో ఆటల కోసం ప్రతి ఒక్కరు గంట సమయం కెటాయించాల్సిన అవసరం ఉందన్నారు. ఆటలతో ఆరోగ్యంతో శారీరక ధృఢత్వం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు రాజేష్, జస్వంత్, అనిల్‌చౌదరి, హేమంత్, జిలాని, ముజీబ్, సచిన్, సాగర్, అఖిల్, అవినాష్, పవన్, తిరుమల్‌రెడ్డి, పృధ్వీ, రాజు, వంశీ, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# దైవారాధనతో మానసిక, శారీరక ప్రశాంతత

## కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃదైవారాదన ద్వారా ప్రతి ఒక్కరిలో మానసిక, శారీరక ప్రశాంతత చేకూరుతుందని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిదిలోని శ్రీ పురం కాలనీలో ముదుగుల రవి గంట స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ, ఇరుముడి పూజ మహోత్సవానికి బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమం వద్ద ఏర్పాటు చేసిన స్వామి వివేకానంద బ్లడ్ బ్యాంక్ వారి రక్తదాన శిబిరం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం, బిజెపి నాయకులు విష్ణువర్దన్‌రెడ్డి, విఠల్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సమ్మోహనం!!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : నవ్యభారతి కూచిపూడి నాట్యాలయం (తార్నాక)నృత్యగురువు నవ్యశ్రీసాయి లక్ష్మి ఉపద్రష్ట శిష్యబృందం నాట్యప్రదర్శన సమ్మోహనపరిచింది. డా.మర్రిచెన్నారెడ్డి మెమొరియల్ రాక్ గార్డెన్‌లో మర్రి సావిత్రీదేవి 101వ జయంతి వేడుకల్లో కూచిపూడి నాట్యప్రదర్శన సాంస్కృతిక కార్యక్రమం జరిగింది.

# క్యాలెండర్ ఆవిష్కరణ!




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ :జవహర్‌నగర్ పద్మశాలి సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ త్యాగరాయగానసభలో జరిగింది. గాంధీనగర్ కార్పొరేటర్ ఏ.పావని వినయ్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పద్మశాలి సంఘం అధ్యక్షులు రాచ శ్రీనివాస్, సనపూరి వెంకటేశ్, పాపయ్య, కోటనిరంజన్, ఆలె భిక్షపతి, అనిల్‌కుమార్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మౌలాలిలో ఘనంగా ఉర్సు ఉత్సవాలు ప్రారంభం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : ఛారిత్రాత్మక మౌలాలి దర్గా ఉర్సు ఉత్సవాలు శనివారం రాత్రి ఘనంగా ప్రారంభమైనాయి. హజ్రత్ అలీ (పంజాబాబా) పుట్టిన రోజు సందర్భంగా ప్రతి యేటా ఈ దర్గాలో ఉర్సు ఉత్సవాలు నిర్వహిస్తుంటారు. మౌలాలి దర్గా ఆవరణలో అర్ధరాత్రి నుంచే హజ్రత్ అలీ పుట్టినరోజు వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. దర్గా నిర్వాహకులు, షియా ముస్లింలు అధిక సంఖ్యలో హజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కేక్ కట్ చేసి పరస్పరం తినిపించుకున్నారు.

పాత మౌలాలిలో ముఖ్యంగా షియా ముస్లింలు నివాసాలలో కేక్ కట్ చేసి హజ్రత్ అలీ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మౌలాలి పరిసర ప్రాంతాల నుంచే మల్కాజిగిరి హైదర్ నగర్ నుంచి, అలాగే జంటనగరాలలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలి వచ్చి మౌలాలి దర్గాను సందర్శించుకుని దర్గా అంతర్భాగంలోని హజ్రత్ అలీ (పంజాబాబా)ని దర్శించుకున్నారు. పాత బస్తిలోని వివిధ ప్రాంతాల నుంచి షియా తెగకు చెందిన ముస్లింలు అధిక సంఖ్యలో సందల్ తీసుకుని ఊరేగింపుగా మౌలాలి దర్గాకు వచ్చారు. వీరికి మౌలాలి చౌరస్తా, కమాన్ చౌరస్తా, పాత మౌలాలిలో స్థానికులు స్వాగత వేదికలను ఏర్పాటు చేసి భక్తులను ఘనంగా స్వాగతించారు. పవిత్రమైన ఉర్స్-ఏ-షరీఫ్ వేడుకలలో కాంగ్రెస్ పార్టీ మౌలాలి 186 డివిజన్ ప్రెసిడెంట్ పోతుల వినోద్ యాదవ్ పాల్గొని, దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. స్వాగత వేదికపై నిలబడి భక్తులను స్వాగతించారు. అదే విధంగా బీఆర్ఎస్ గ్రేటర్ మాజీ కార్యదర్శి అమీనుద్దీన్, ఎస్ కే బాబా, ఎంఏ ఖుద్దూస్.తో కలిసి స్వాగత వేదిక వద్ద నిలబడి భక్తులకు ఘన స్వాగతం పలికారు. భక్తులందరి సంక్షేమం, శాంతి మరియు సౌభాగ్యం కోసం ప్రార్థించారు. ఈ సందర్భంగా మత పెద్దలు ఉర్స్-ఏ-షరీఫ్ యొక్క ఆధ్యాత్మిక ప్రాధాన్యతను తెలియజేశారు. మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే ఈ పవిత్ర వేడుక సమాజంలో సోదర భావాన్ని,







ఐక్యతను మరింత బలోపేతం చేస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమాల లో స్థానిక ముస్లింలు రజాఅలీ, అలీజాన్, అమీనుద్ధీన్, ఖాజాపాషా, ఎంఏ ఖుద్దూస్, ఎస్ కే బాబా, బీఆర్ఎస్ సీనియర్ నాయకు లు భాగ్యానంద్ రావు, మహ్మద్ ఉస్మాన్, ఆదినారాయణ, వంశీ ముదిరాజ్, జోగు శ్రీనివాస్, గౌలీకర్ శైలేంధర్, బుద్ధి నర్సింగ్ రావు, గౌలీకర్ దినేష్ కుమార్, బాలస్వా మి, నవాబ్, కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి బీబ్లాక్ అధ్యక్షు డు వెంకటేష్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ బి కే శీను, సీనియర్ నాయకులు గున్నాల అరు ణ్ గౌడ్,, హమీద్ భాయ్, వెంక టేష్, ఫారుక్, ఫరీద్ భాయ్, గడ్డంసత్తి, గోపాల్, ప్రేమ్ చరణ్, మహిళా నాయకురాళ్ళు మైముదా బేగం, షేక్ జాన్ బీ, సునీత, పద్మ, యూత్ కాంగ్రెస్ శ్యామ్, లక్ష్మణ్, నరసింహ, శివ, తనీష్, నాని, పవన్, రిషి, నీరజ్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా గౌడ ఐక్య సాధన సమితి కాలమాని ఆవిష్కరణ

▶▶ ఆవిష్కరించిన బాలగోని బాలరాజు గౌడ్, అంబాల నారాయణ గౌడ్ ▶▶ గౌడ్ క్యాలెండర్ ఆఫ్ ది ఈయర్ గా రచయిత స్వర్గీయ కొంపెల్లి వెంకట్ గౌడ్ ప్రకటన



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : నూతన సంవత్సరం – 2026 గౌడ , బిసిల హక్కుల సాధన సంవత్సరంగా ముందుకు పోతూ , భవిష్యత్ పోరాట రూపాలను రూపొందించే విధంగా కార్యాచరణ చేపడతామని గౌడ ఐక్య సాధన సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారాయణ గౌడ్ ప్రకటించారు. ఆదివారం చిక్కడపల్లిలోని బీసీ పొలిటికల్ ఫ్రంట్ రాష్ట్ర కార్యాలయంలో క్యాలెండర్ ఆవిష్కరణను వేడుకగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బీసీ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ బాలగోని బాలరాజు గౌడ్, గౌడ ఐక్య సాధన సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారాయణ గౌడ్, ఇతర గౌడ, పొలిటికల్ ఫ్రెండ్ నేతలు పెద్ద ఎత్తున పాల్గొని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి బాలరాజు గౌడ్ మాట్లాడుతూ, గత దశాబ్దన్నర కాలంగా గౌడ ఐక్య సాధన సమితి క్యాలెండర్ ఆవిష్కరణను చేపడుతుండడం హర్షనీయమన్నారు. దీని ద్వారా గౌడ్ లలో ఐక్యత పెరిగి , కుల సమస్యల పరిష్కారానికి అవకాశం లభిస్తుందని అన్నారు. బీసీ ల్లో అతిపెద్ద కమ్యూనిటీగా ఉన్న గౌడ్లకు జనాభా దామాషా ప్రకారం రాజకీయ ప్రాధాన్యత చట్టసభల్లో లభించడం లేదని చెప్పారు. గౌడ సంఘాన్ని నడుపుతూ వారి చైతన్యానికి వెన్నుముకగా నిలిచిన అధ్యక్షుడు అంబాల నారాయణ గౌడ్ అభినందనీయుడుగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ కల్లుగీత వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు అయిలి వెంకన్న గౌడ్, గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు యెలికట్టే విజయకుమార్ గౌడ్, బిసి పోలిటికల్ ఫ్రంట్ వైస్ చైర్మన్ సూగూరి దురయ్య గౌడ్, బిసి జేఏసి చైర్మన్ కోల జనార్ధన్ గౌడ్, గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు బత్తిని మురహరి గౌడ్ , గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొన్నం నారాయణ గౌడ్, ప్రచార కమిటి కార్యదర్శి డాక్టర్ జవ్వాజీ అంజయ్య గౌడ్, బిసి పోలిటికల్ ఫ్రంట్ కన్వీనర్ బైరు శేకర్, సింగం నగేష్ గౌడ్, గాలి సత్యనారాయణ ,గౌడ కుల హక్కుల పోరాట కమిటీ జాతీయ అధ్యక్షులు నక్క కృష్ణ గౌడ్, అయిలయ్య గౌడ్,

గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర కార్యదర్శులు పొడిశెట్టి వెంకన్న, ఈశ్వరయ్య గౌడ్ ,కొండూరి దత్తుగౌడ్, సుర్వి బాస్కర్ గౌడ్ ,నక్క శ్రీనివాస్ గౌడ్ హర్ష వర్ధన్ గౌడ్ ,తండ రమేష్ గౌడ్ పల్లే వెంకటేశ్ గౌడ్, పాల ఓంకర్ గౌడ్ అశోక్ గౌడ్ పాశం రవిగౌడ్ ,ముత్యం ముఖేష్ గౌడ్ శివకుమార్ గౌడ్, కరణకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డి సేవా సమితి క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి

కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : చంపాపేట్ డివిజన్ పరిధిలోని మాధవ నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతనంగా రూపొందించిన రెడ్డి సేవా సమితి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మనమంతా సంఘ జీవులమని, ఐకమత్యంతో ముందుకు సాగినప్పుడే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. రెడ్డి సేవా సమితి సామాజిక, సాంస్కృతిక, విద్యా రంగాల్లో చురుకుగా పనిచేస్తూ సమాజానికి విశేష సేవలు అందిస్తున్న సంఘమని ప్రశంసించారు. చదువు పట్ల ఆసక్తి ఉన్నప్పటికీ ఆర్థిక పరిస్థితుల కారణంగా చదవలేని పిల్లలను, అనాథ పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు సంఘం మరింత ముందుకు రావాలని సూచించారు. అలా చేస్తే సమాజంలో రెడ్డి సేవా సమితికి మరింత మంచి పేరు వస్తుందన్నారు.

రెడ్డి సేవా సమితి అభివృద్ధికి తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని వంగా మధుసూదన్ రెడ్డి హామీ ఇచ్చారు. అదేవిధంగా చంపాపేట్ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలు, బస్తీలలో నూతన సీసీ రోడ్లు, వరద నీటి కాలువలు,



వాటర్ లైన్లు, డ్రైనేజ్ లైన్లు, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణ పనులు దాదాపుగా పూర్తయ్యాయని తెలిపారు. డివిజన్ అభివృద్ధి దిశగా నిరంతరం కృషి చేస్తున్న కార్పొరేటర్ కి కాలనీ సంక్షేమ సంఘ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సేవా సమితి అధ్యక్షులు జైపాల్ రెడ్డి, మరియు సభ్యులు హనుమంత్ రెడ్డి, విజయ్ సేనా రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, రఘునందన్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, మణిపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వై.వి రెడ్డి, మరియు బీజేపీ చంపాపేట్ డివిజన్ అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు లింగాల దశరథ్ గౌడ్, మాధవ్ నగర్ కాలనీ అధ్యక్షులు గోపాల్ మరియు పెద్దలు పాల్గొన్నారు.

## గన్ ఫౌండ్రి మసీదు నిధుల గోల్మాల్ పై విచారణ చేయాలి




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : గన్ ఫౌండ్రీ బస్తీలోని మజీద్ ఇ అలియా (మసీదు) నిధుల గోల్మాల్ కు కారణమైన అధ్యక్షుడు గులాం యస్దానినీ పదవి నుంచి తొలగించి, అవినీతిపై విచారణ చేయాలని ముస్లిం పెద్దలు కోరారు. ఈ మేరకు ఆదివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో మహమ్మద్ రియాజ్, షమీవుల్లా ఆజాద్, మౌలానా సయ్యద్ హమీద్ హుస్సేన్, ఎం ఏ కవి అబ్బాసి , ఎండి ఇంతియాజ్, విజయ్ జైన్ , సయ్యద్ అల్తాఫ్ ఉద్దీన్ లు మీడియాతో మాట్లాడారు. మసీదుకు చెందిన దాదాపు రూ. 35 లక్షల నిధులు గోల్మాలయాయని అన్నారు. ఈ నిధులపై ముస్లిం యువకుడు ఎండి రియాజ్ హైకోర్టులో ఫిర్యాదు చేశాడని అన్నారు. దీనిపై తీర్పు ఇచ్చిన కోర్టు మూడు నెలల్లో నిధులకు చెందిన సమాచారాన్ని మసీదు అధ్యక్షుడు సమర్పించాలని ఆదేశించిందన్నారు. తప్పించుకు తిరుగుతున్న అధ్యక్షుడిపై రియాజ్ వక్ఫ్ బోర్డులో సైతం ఫిర్యాదు చేశాడనీ చెప్పారు. దీనిపై ఆగ్రహించిన ఒక బోర్డ్ చైర్మన్ హజమతుల్లా, రియాజ్ ను విచక్షణారహితంగా కొట్టాడని అన్నారు. బాధితుడు వెంటనే ఈ దాడి కారణమైన చైర్మన్, మసీదు అధ్యక్షుడిపై అబిడ్స్ పీఎస్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. నిధులను గోల్మాల్ చేయడమే కాకుండా దాడికి పాల్పడిన ఇరువురిని వారి పదవులు నుంచి తొలగించి మసీదును, వక్ఫ్ బోర్డు ఆస్తులను కాపాడాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# డైరీ ఆవిష్కరణ!!




ముషీరాబాద్ మేజర్ న్యూస్ : తాందార్. (తెలంగాణ మ్యానుఫ్యాక్చరర్స్ డీలర్స్ రిపేర్స్ అసోసియేషన్ ) రూపొందించిన 2026 డైరీ ఆవిష్కరణ కార్యక్రమం గాంధీనగర్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్కాజిగిరి లోక్ సభ సభ్యులు ఈటెల రాజేందర్ హాజరై డైరీ ఆవిష్కరించారు. అలాగే లీగల్ మెట్రాలజీ డైరెక్టర్ అశుతోష్ అగర్వాల్ డైరీ ని జూమ్ ద్వారా ఆన్లైన్లో డైరీ ని విడుదల చేసి. పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమాన్ని తందారు అధ్యక్షులు శ్రీ రబ్బాని గారు అధ్యక్షత వహించి కార్యక్రమాన్ని ఉద్దేశించి దిశా నిర్దేశం చేయడం జరిగింది. తదనంతరం అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు సురేష్ , కార్యదర్శి ఏవి ప్రసాద్ మాట్లాడుతూ మనమంతా ఒక కుటుంబ సభ్యులు లాగా కలిసి ఉండాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గిరిధర్ రావు , కోశాధికారి తోట నరేష్ పటేల్, సంయుక్త కార్యదర్శి అజిత్ గుప్తా , సంయుక్త కోశాధికారి మహమ్మద్ అహ్మద్ అలీ, పి ఆర్ ఓ జనార్దన్ గుప్త , ఈసీ మెంబర్ రాఘవగారు, అలాగే ఆంధ్రప్రదేశ్ అసోసియేషన్ నుండి అధ్యక్షులు అప్పారావు , కార్యదర్శి సాంబశివరావు గారు మరియు అధిక సంఖ్యలో సభ్యులు పాల్గొనడం జరిగింది.

## ప్లాస్టిక్‌ను పారద్రోలాలి - క్లాత్ బ్యాగులను వాడాలి



హైదరాబాద్, మేజర్ న్యూస్: ఎర్రగడ్డ మోడల్ రైతు మార్కెట్లో లైన్స్ క్లబ్ లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సనత్ నగర్ వారి ఆధ్వర్యంలో తాజా పండ్లు కూరగాయలు మరియు ఇతర మన ఇళ్లలో వాడుకునే నిత్యవసర సరుకులు ప్లాస్టిక్ బ్యాగులలో కాకుండా గుడ్డతో తయారు చేసేటటువంటి సంచులలో తీసుకొని పోవాలి అని చెప్పే కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇటీవల కాలంలో ప్లాస్టిక్ వస్తువులు వాడటం వలన బీపీ షుగర్ తో సమానంగా క్యాన్సర్ అనే మహమ్మారి వ్యాధి వచ్చే ప్రమాదం ఉందని ప్రముఖ సామాజికవేత్త, పర్యావరణ పరిరక్షణ సమితి చైర్మన్ లయన్ అన్నెం కోటిరెడ్డి తెలిపారు. ఒట్టి చేతుల్లో వచ్చినటువంటి వినియోగదారులకు గుడ్డతో తయారు చేసినటువంటి బ్యాగులను ఉచితంగా ఇవ్వడం జరిగింది. ప్లాస్టిక్ వలన జరిగే అనర్థాలు గురించి అవగాహన చేయడం జరిగింది.

# అపూర్వమైన రీతిలో న్యూస్ రీడర్ల ఆత్మీయ సమ్మేళనం



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 4 : దేశ విదేశీ భాషల్లో వార్తా ప్రసారాలు, సంగీత, సాహిత్య, విద్యా, వైజ్ఞానిక కార్యక్రమాలు అందించడంలో ఆకాశవాణి సేవలు అనితర సాధ్యమని వక్తలు అన్నారు. తురగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలోని డాక్టర్ నందమూరి తారక రామారావు కళామందిరంలో జరిగిన తరతరాల ఆకాశవాణి న్యూ స్ రీడర్ల ఆత్మీయ సమ్మేళనం అపూర్వమైన రీతిలో జరిగింది. గత 60 ఏళ్ల కాలంలో ఢిల్లీ, హైదరాబాద్, విజయవాడ కేంద్రాల నుంచి తెలుగులో జాతీయ, ప్రాంతీయ వార్తలు చదివిన ఆరు తరాల న్యూస్ రీడర్లు, అనువాదకులు ఈ సమ్మేళనంలో పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆకాశవాణి విశ్రాంత ప్రిన్సిపల్ డైరెక్టర్ జనరల్ నూకల వేణుధర్ రెడ్డి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆకాశవాణి బ్రిటిష్ కాలం నుంచి వార్తలు, ఇతర కార్యక్రమాలు ప్రసారం చేస్తున్నదని, ముఖ్యంగా వందకు మించిన దేశ విదేశీ భాషల్లో వార్తలందించడంతో పాటు సంగీతానికి అందించిన, అందిస్తున్న సేవలు నిరుపమానమైనవని తెలిపారు. సంగీత విద్వాంసులకు ఆకాశవాణి మొదటి నుంచి వేదికగా నిలుస్తున్నదని, అయితే మధ్యలో సంగీత కార్యక్రమాలను రికార్డు చేయకపోవడం వల్ల గొప్ప వారసత్వ సంపదను కోల్పోయామని వేణుధర్ రెడ్డి వివరించారు. సభకు తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రధాన కార్యదర్శి, సీనియర్ క్యాజువల్ న్యూస్ రీడర్ డాక్టర్ జె. చెన్నయ్య అధ్యక్షత వహించి మాట్లాడుతూ.. మహామహులైన వారు న్యూస్ రీడర్లు గా పనిచేసి ఆకాశవాణి వార్తా విభాగాలను సుసంపన్నం చేశారని, శ్రోతల హృదయాల్లో సుస్థిర స్థానం ఏర్పరచుకున్నారని తెలిపారు. ఢిల్లీ నుంచి వార్తలు చదివి విశేషమైన ప్రఖ్యాతి వహించిన కందుకూరి సూర్యనారాయణ, ప్రయాగ రామకృష్ణ తమ అనుభవాలను వివరిస్తూ ప్రసంగించారు. ప్రేక్షకుల కోరికపై ఆకాశవాణి వార్తలు చదువుతున్నది కందుకూరి సూర్యనారాయణ, ప్రయాగ రామకృష్ణ అని అలనాటి రోజులు గుర్తు తెచ్చారు. ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఓలేటి పార్వతీశం మాట్లాడుతూ.. కొంగర జగ్గయ్య, అద్దంకి మన్నార్, కందుకూరి సూర్యనారాయణ,దుగ్గిరాల పూర్ణయ్య, జోలిపాలెం మంగమ్మ, మామిళ్ళపల్లి రాజ్యలక్ష్మి వంటి మహా న్యూస్ రీడర్లు ఆకాశవాణిలో వార్తలు చదివిన కాలం స్వర్ణయుగమన్నారు.

## పీఎం క్రీడా మహోత్సవంలో యువత పాల్గొనాలి : మేకల సారంగపాణి



సీతాఫలమండి, మేజర్ న్యూస్: ప్రధాన మంత్రి క్రీడా మహోత్సవం సికింద్రాబాద్ లోక్ సభ పరిధిలో నియోజకవర్గంలోని బౌద్ధనగర్ డివిజన్‌లో క్రికెట్, కబడ్డీ, కోకో వాలిబాల్, 100 మీ., 200 మీ. రన్నింగ్ మరియు తగ్గఫర్ క్రీడల నిర్వహణ కోసం ఎన్రోల్మెంట్ కార్యక్రమాన్ని బీజేపీ సీనియర్ నాయకుడు సాయి దత్తు ఆధ్వర్యంలో అశోక్ నగర్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కంటెస్టెడ్ ఎమ్మెల్యే జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి హాజరైనారు. సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గంలో ఈ క్రీడలు పోటీలు కేంద్ర మంత్రివర్యులు గంగాపురం కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 20న నిర్వహించనున్నారు. ఎలాంటి ప్రవేశ రుసుము లేదని తెలిపారు. 16 సంవత్సరాల నిండిన యువతలో ఉన్న నైపుణ్యాన్ని చాటుకోవాలని మంచి బహుమతులు గెలుచుకోవాలని మేకల సారంగపాణి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సాయి దత్తతో పాటు కంటెస్టెడ్ కార్పొరేటర్ మేకల కీర్తి హర్ష కిరణ్, హనుమంతు ముదిరాజ్, జయంత్, లడ్డు, తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న శ్రీకృష్ణ పారిజాతం కూచిపూడి రూపక ప్రదర్శన



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 4 : శ్రీకృష్ణ పారిజాతం ఒక దివ్య కూచిపూడి నృత్య రూపకమని భారత్ వరల్డ్ రికార్డ్ వ్యవస్థాపకుడు రమణారావు అన్నారు. స్పందన నృత్య కేళి స్కూల్ ఆఫ్ డాన్స్ ఆధ్వర్యంలో భాగ్యనగరం లో దశావశాంతల నృత్య కేళి పేరిట రూపక ప్రదర్శన డాక్టర్ నమాని రవికుమార్ నిర్వహణలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రమణ రావు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కృష్ణుడి లీలా వినోదాల సమాహారమే శ్రీకృష్ణ పారిజాతం అని ఇంద్రుడు బహుకరించిన పారిజాత పుష్పం చుట్టూ తిరిగే కథ అని వివరించారు. భారతీయ శాస్త్రీయ నృత్య వైభవాన్ని, శ్రీకృష్ణుని దివ్య గాథను చాటిచెప్పే ప్రయత్నాన్ని అభినందించారు. సభకు ముందు కళాకారులు ప్రదర్శించిన నృత్య రూపక ప్రదర్శన ఆకట్టుకుంది. కార్యక్రమంలో డాక్టర్ నామిని రవికుమార్ , స్పందన నృత్య కేళి మనస్పందన చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు గురువులు శ్రీకాంత్ గౌడ్, జక్క కృష్ణ,డాక్టర్ మీనాక్షి, మోహన కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



శాంబీపూర్ రాజు జన్మదిన సందర్భంగా రక్త దాన శిబిరం

## హెల్పింగ్ హార్ట్ సొసైటీ వారి నూతన క్యాలెండర్ ఆవిష్కరణ




కొంపల్లి మేజర్ న్యూస్ : 126 జగద్గిరిగుట్ట డివిజన్ మగ్దూం నగర్ లోని హెల్పింగ్ హార్ట్ సొసైటీ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర 2026 క్యాలెండర్ ని ఆదివారం బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ చింతల్ లోని తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హార్ట్ సొసైటీ ఫౌండర్, ప్రెసిడెంట్ తోటే విజయ్ కుమార్, సభ్యులు డాక్టర్ సత్యనారాయణ, అమల్, సందీప్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్రా అశోక్, డివిజన్ ఉపాధ్యక్షులు సయ్యద్ సాజిద్, నాయకులు బండ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే వివేకానంద




జీడిమెట్ల మేజర్ న్యూస్ : చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో టీజీఎస్ఆర్టిసి బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం, జీడిమెట్ల డిపో ఆధ్వర్యంలో నూతనంగా రూపొందించిన 2026 సంవత్సరం క్యాలెండర్ ను ఆదివారం బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం సలహాదారులు ఆర్.గోవర్ధన్, స్టేట్ సెక్రటరీ మల్లయ్య గౌడ్, సలహాదారులు ఎం.కృష్ణ, అధ్యక్షులు కోల రాజు గౌడ్, సెక్రటరీ ముద్దం మహేష్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ బి.మల్లేష్ ముదిరాజ్, కోశాధికారి కె. సురేష్ కుమార్, సభ్యులు కవిత, ఉమాదేవి, కృష్ణా భాయ్, వరలక్ష్మి, స్వాతి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, పోతే శ్రీకాంత్, నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సీతాఫలమండి డివిజన్ లో సమస్యలపై దృష్టి

### అదం సంతోష్ కుమార్ నేతృత్వంలో సత్వర పరిష్కార చర్యలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ నియో జకవర్గం సీతాఫలమండి చిలకలగూడా ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొం టున్న సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ నాయకుడు, కంటెస్టెడ్ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇం చార్జ్ అదం సంతోష్ కుమార్ నేతృత్వంలో సంబంధిత అధికారులతో పాదయాత్ర నిర్వహించారు. ప్రజల ఇబ్బందులను ఆలస్యం లేకుండా పరిష్కరించాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. రానున్న జీహెచ్ఎంసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా క్యాడర్ లో ఉత్సాహం నింపుతూ, ప్రతి కార్యకర్త ప్రజల్లో ఉండి, పార్టీ విధానాలను విస్తృతంగా తీసుకెళ్లాలని ఆదం సంతోష్ కుమార్ సూచించారు. ఈ కార్యక్రమంలో సందీప్, జలందర్ రెడ్డి, సురేష్ లాల్, బబ్లు, అనిల్, స్థానిక కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సంక్రాంతి సంబురాలు




రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 4 : సంక్రాంతి పండుగ సందర్భంగా భారత్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు పేరిట కూచిపూడి నృత్య ప్రదర్శనలు రవీంద్రభారతిలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ సినీనటుడు కాశీ విశ్వనాథ్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగు రాష్ట్రాల్లో అత్యంత వైభవంగా జరుపుకునే పండుగ సంక్రాంతి అని వివరించారు. భారత్ ఆర్ట్స్ అకాడమీ విలక్షణమైన కార్యక్రమాలను నిర్వహిస్తూ.. కళలు కళాకారులను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రముఖ సినీ దర్శకుడు కాశీ విశ్వనాథ్, ప్రముఖ సినీ నటుడు అశోక్ కుమార్, టీవీ ఆర్టిస్ట్ శ్రీవాణి విక్రమ్ తో పాటు భారతి కూచిపూడి డాన్స్ అకాడమీ ఫౌండర్ డాక్టర్ చింత శివ ఆదినారాయణ, సొసైటీస్ ఫౌండర్ చైర్పర్సన్ పద్మజ రాణిలకు సంక్రాంతి నంది అవార్డు పురస్కారాలను అందజేశారు. పలువురు నాట్య గురువులకు సంగీత గురు పేరిట ఘనంగా సన్మానించారు. అనంతరం కళాకారులు ప్రదర్శించిన సంస్కృతిక నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. భారత్ ఆర్ట్స్ అకాడమీ ఫౌండర్ లలితారావు సభను సమన్వయం చేశారు.

## కూన శ్రీశైలం గౌడ్‌ను కలిసిన కేసర్ నగర్ వాసులు



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ను ఆదివారం కేసర్ నగర్ వాసులు కలిశారు. ఈ సందర్బంగా కైసర్ నగర్ నుండి అలీఫ్ ఎస్టేట్ కు వెళ్లే రహదారి పోలీసు వారు మూసివేయడంతో ఈ రహదారిని తెరిపించవలసిందిగా కూన శ్రీశైలం గౌడ్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ సుమారు 2000 మందిమి ప్రతిరోజు ఈ రహదారి వెంబడి డ్యూటీకి వెళ్తామని, చిరు ఉద్యోగులు, ఏరోజుకారోజు పనులు చేసుకునే వారు కూడా ఉన్నారని ఈ రహదారి మూసి వేయడం వలన చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. చుట్టూ తిరిగి వెళ్ళటం వల్ల చార్జీలు కూడా ఎక్కువ అవుతున్నాయని అందుచేత తమరు ఈ రహదారిని పోలీసు అధికారులతో మాట్లాడి ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు తెరిపించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. అనంతరం శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ఈ విషయం పై వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి ఈ సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎండి తోఫిక్ మహమ్మద్, పండరి, జమీల్, భవాని, ఎండి పాషా, ముక్తార్, కవిత, స్వప్న, దావూద్, కుద్దూస్, రూప, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన గుండెకు ఫిట్‌నెస్ అవసరం

**- స్థూలకాయం వల్ల గుండె, మెదడు పక్షవాతాల ప్రమాదం పెరుగుతుంది - డా. గోకుల్ రెడ్డి, కన్సల్టెంట్ కార్డియాలజిస్ట్, అపోలో హాస్పిటల్స్, జూబ్లీ హిల్స్**



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి : అద్దంలో చూసు కున్నప్పుడు శరీరం అధిక బరువుగా ఉందని అనిపిస్తేఆ సమయంలో అప్రమత్తమవ్వాల్సిన అవసరం ఉంది. స్థూలకాయం కేవలం శరీరాకృతికి సం బంధించిన సమస్య మాత్రమే కాదు ఇది అనేక ప్రమాదకర వ్యాధులకు మూల కారణ మవుతుందని కార్డియాలజిస్ట్‌లు హెచ్చరిస్తున్నారు. స్థూలకాయం వల్ల అధిక రక్తపోటు, మధుమేహం, ఇన్సులిన్ నిరోధకత, రక్తనాళాల్లో కొవ్వు పేరుకుపోవడం (అథెరోస్క్లిరోసిస్) వంటి సమస్యలు తలెత్తుతాయి. ఫలితంగా గుండెపోటు, మెదడు పక్షవాతం వచ్చే ప్రమాదం గణనీయంగా పెరుగుతుందని వైద్యులు చెబుతున్నారు. ఇటీవలి కాలంలో దేశంలో స్థూలకాయం వేగంగా పెరుగుతోంది. కూర్చునే జీవనశైలి,డెస్క్ ఉద్యోగాలు ,అధిక కాలరీలుకొవ్వుతో కూడిన ఫాస్ట్ ఫుడ్ వినియోగం ఇందుకు ప్రధాన కారణాలు. అమెరికాలో ఫాస్ట్ ఫుడ్ సంస్కృతి ఎలా వ్యాపించిందో భారత్ కూడా అదే దిశగా వెళ్తుండటం ఆందోళన కలిగించే విషయం.

ఆహార నియమాలు పాటించాలి: బరువు నియంత్రణలో ఆహారం కీలక పాత్ర పోషిస్తుంది. భోజనం చేసేటప్పుడు పూర్తిగా కడుపు నిండేలోపేసుమారు 75 శాతం నిండినప్పుడు ఆపేయడం మంచిది. భోజనాన్ని సలాడ్‌తో ప్రారంభిస్తే అవసరమైన విటమిన్లు లభించడమే కాకుండా ప్రధాన భోజనంలో అధిక కాలరీలు తీసుకునే అవకాశం తగ్గుతుంది.

నిత్య వ్యాయామం అవసరం.ప్రతిరోజూ కనీసం 30 నిమిషాల పాటు నడక అలవాటు చేసుకోవాలి. ఆరోగ్య పరమైన సమస్యలు లేనివారు తప్పనిసరిగా ఇది పాటించాలి. ఉదయం నడకకు సమయం లేకపోతే ఇంట్లో ట్రెడ్‌మిల్ ఉపయోగించుకోవచ్చు. అయితే సరైన కుషనింగ్ ఉన్న షూస్ ధరించకపోతే మోకాలు, నడుం సంధుల్లో నొప్పులు వచ్చే ప్రమాదం ఉందని వైద్యులు సూచిస్తున్నారు. సంధి సమస్యలు ఉన్నవారు కొద్దికొద్దిగా నడిచి మధ్యలో విశ్రాంతి తీసుకోవాలి.

మందులు వైద్యుల సూచనతోనే బరువు తగ్గేందుకు ఆకలిని తగ్గించే, కొవ్వు శోషణను అడ్డుకునే కొన్ని మందులు మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి. అయితే ఇవి అందరికీ సరిపోవు. ముఖ్యంగా అధిక రక్తపోటు, గుండె బలహీనత, గుండె స్పందనలో అవకతవకలు ఉన్నవారికి దుష్ప్రభావాలు కలిగించే అవకాశం ఉంది. కాబట్టి వైద్యుల పర్యవేక్షణలో మాత్రమే ఈ మందులు వాడాలని సూచిస్తున్నారు.

పరీక్షలు తప్పనిసరి అధిక బరువు ఉన్నవారు రక్తపోటు, రక్తంలో చక్కెర స్థాయి, థైరాయిడ్, కొలెస్ట్రాల్ పరీక్షలు చేయించుకోవాలి. ఇవి నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో అకస్మాత్తుగా గుండె జబ్బులు వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.క్రాష్ డైట్లకు దూరంగా ఉండాలి: త్వరగా బరువు తగ్గాలనే ఉద్దేశంతో పూర్తిగా తినడం మానేయడం లేదా క్రాష్ డైట్లను అనుసరించడం ప్రమాదకరం. ఇది రక్తంలో చక్కెర తగ్గడం, ఎలక్ట్రోలైట్ లోపాలకు దారితీయవచ్చు. ఆహార పరిమాణాన్ని క్రమంగా తగ్గిస్తూ, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవడమే ఉత్తమ మార్గమని వైద్యులు సూచిస్తున్నారు.

ప్రమాద కారకాలను తగ్గించేందుకు సంకల్పించండి పొగతాగడం: సిగరెట్ లేకుండా ఉదయపు కాఫీ తాగండి కొలెస్ట్రాల్: బస్ స్టాప్ ఒకటి ముందే దిగిపోయి నడవండి రక్తపోటు: వాహనం నడుపుతున్నప్పుడు ఓర్పు పాటించండి మధుమేహం: ప్రతిరోజూ కనీసం ఐదు సూర్యనమస్కారాలు చేయండి

కూర్చునే జీవనశైలి: చురుకైన జీవితం అలవాటు చేసుకోండి మానసిక ఒత్తిడి: నవ్వును అలవాటు చేసుకుని హాస్యభావన పెంచుకోండి గుండె ఆరోగ్యం మన జీవనశైలిపైనే ఆధారపడి ఉంటుంది. ఈ రోజే చిన్న మార్పులతో ప్రారంభిస్తే రేపటి పెద్ద సమస్యలను నివారించవచ్చని వైద్యులు సూచిస్తున్నారు.

## ఘనంగా జాయ్ ఆఫ్ యోగ కాన్వకేషన్ - 2026



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : సాధారణ శారీరక వ్యాయామాన్ని మించిన ప్రయోజనాలు యోగాతో ఉండడం వల్లనే పాశ్చాత్య ప్రపంచం కూడా యోగ పట్ల ఆకర్షితులై ఆచరిస్తున్నారని తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ అన్నారు. జాయ్ ఆఫ్ యోగ అకాడమీ తన 18వ వార్షికోత్సవం, యోగా టీచర్ ట్రైనింగ్ కోర్స్ కాన్వకేషన్ను మల్కాజ్గిరి లోని ఒక గ్రాండ్ వేడుక బ్యాంక్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఆరోగ్యం మాత్రమే కాదు యోగ వల్ల అందమైన ఆకృతి రక్తపోటు అదుపులో ఉంటుందని అమెరికా కెనడా మొదలగు పాశ్చాత్య దేశాలలో కూడా యోగ కేంద్రాలలో అందరూ క్రమం తప్పకుండా యోగబ్యాసం చేస్తారని వివరించారు. ఉస్మానియా యూనివర్సిటీ జాయింట్ డైరెక్టర్ అడ్మిషన్స్ ప్రొఫెసర్ అలీ మాట్లాడుతూ నడుము నొప్పి ఆర్థరైటిస్ డయాబెటిక్ బ్లడ్ ప్రెషర్ వంటి దీర్ఘకాలిక నొప్పుల నుండి యోగా ఒక మంచి ఔషధంగా పనిచేస్తుందని వివరించారు. ఈ సందర్భంగా జయ యోగ మేనేజింగ్ డైరెక్టర్ యువి నాగలక్ష్మి గత 18 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న కార్యక్రమాలను వివరించారు. ఈ కాన్వకేషన్ లో నాగరాజ్ సాయి చక్రవర్తి , కిరణ్మయి, డాక్టర్ చంద్రశేఖర్ , జయ ఆఫ్ యోగ ఇన్స్టిట్యూట్ విద్యార్థి సమన్వయకర్తలు నిహారిక, రాధిక , లహరి, శ్యామకృష్ణ సహకారంతో ఘనంగా ముగిసింది,అనేకమంది విద్యావేత్తలు యోగా నిపుణులు పాల్గొని ప్రసంగించారు. జాయ్ ఆఫ్ యోగ యోగ డైరెక్టర్ గా అపారమైన సేవలందిస్తూ ప్రజలలో యోగ పై అనేక కార్యక్రమాలు చేసి ఎన్నో అవార్డు పొందిన యువి నాగలక్ష్మి అందరూ ప్రశంసించి సన్మానించారు.ఈ సందర్భంగా సర్టిఫికెట్స్ మెడల్స్ ప్రధానం చేశారు.

# కోలుకోవడమే కీలకం..

**- న్యూరోసర్జరీల తర్వాత రీహాబిలిటేషన్ అవసరం**

**-అనంత రీహాబ్ రెండో వార్షికోత్సవ సందర్భంగా సీఎంఈ**

**-అనంత, టీఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహణ**



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: న్యూరో సర్జరీల అనంతరం చేసే రీహాబిలిటేషన్‌కు అత్యంత ప్రాధాన్యం ఉందని, ఆ విషయంలో ఎప్పటికప్పుడు వస్తున్న సరికొత్త విషయాలను తెలుసుకోవడం ద్వారా ఈ రంగం లో పురోగతి సాధించవచ్చని వక్తలు పేర్కొన్నారు. న్యూరోసర్జరీలు, ఇతర ప్రధాన శస్త్రచికిత్సల అనంతరం రోగులను సాధారణ స్థితికి తీసుకురావడంతో రెండేళ్ల పాటు చేస్తున్న నిరంతర కృషి సందర్భంగా అనంత ఎంకే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఆధ్వర్యంలో “ఫ్రాంటియర్స్ ఇన్ పెయిన్ అండ్ న్యూరో రీహాబిలిటేషన్” అనే అంశంపై కంటిన్యువస్ మెడికల్ ఎడ్యుకేషన్ (సీఎంఈ) కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. దీనికి తెలంగాణ న్యూరో సైన్సెస్ సొసైటీ (టీఎన్ఎస్ఎస్) తన సహకారం అందించింది. నొప్పి నివారణ వైద్యం, న్యూరాలజీ, న్యూరోసర్జరీ, రీహాబిలిటేషన్ సైన్సెస్ రంగాలకు చెందిన దాదాపు 200 మంది వరకు వైద్యనిపుణులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని అనంత ఎంకే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ డైరెక్టర్ డాక్టర్ ఎంఎస్ ఆనందరావు, సీఈఓ డాక్టర్ ఎం చంద్రశేఖర్, టీఎన్ఎస్ఎస్ కార్యదర్శి డాక్టర్ ఎన్. ప్రతాప్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎం చంద్రశేఖర్ మాట్లాడుతూ, “నొప్పి నివారణ, న్యూరో రికవరీ అనేవి ఇక కేవలం వైద్యానికి సంబంధించినవి మాత్రమే కాదు. మనమంతా ఒక కొత్త శకంలోకి అడుగుపెడుతున్నాం. వీటికి సమన్వయంతో కూడిన ప్రయత్నాలు అవసరం. అర్థవంతమైన సహకారంతో భవిష్యత్తును తీర్చిదిద్దడం ఎలాగన్నది ఈ సీఎంఈలో క్షుణ్ణంగా వివరిస్తున్నాం” అని చెప్పారు.అనంత రీహాబ్ రెండో వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ సీఎంఈ కార్యక్రమం ఈ విజయాన్ని ఉత్సవంలా చేసుకోవడంతో పాటు.. రికవరీ చికిత్సల భవిష్యత్తుకు మార్గదర్శనం వహిస్తోంది. కేవలం రెండేళ్లలోనే అనంత రీహాబ్ సంస్థ దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ రీహాబిలిటేషన్ కేంద్రంగా ఎదిగింది. ఇక్కడ స్ట్రోక్ అనంతరం, శస్త్రచికిత్సల అనంతరం, ప్రమాదాల తర్వాత, దీర్ఘకాల నొప్పితో బాధపడుతున్న రోగులు కోలుకోవడానికి అన్ని విభాగాలలో చికిత్సలు అందిస్తున్నారు.ఈ కార్యక్రమం లో కిమ్స్ ఆస్పత్రి న్యూరోసర్జరీ విభాగాధిపతి డాక్టర్ మానస్ కుమార్ పాణిగ్రాహి, నిమ్స్ ఆస్పత్రి న్యూరాలజీ విభాగాధిపతి డాక్టర్ సూర్యప్రభ, ఉస్మానియా వైద్య కళాశాల న్యూరోసర్జరీ విభాగాధిపతి డాక్టర్ శ్రీధరాల శ్రీనివాస్, ఇంటర్వెన్షనల్ పెయిన్ ఫిజిషియన్ డాక్టర్ కారుమూరి అనూష, కిమ్స్ ఆస్పత్రి న్యూరో ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ అజయ్ కుమార్ మిద్దె, శ్రీకృష్ణ న్యూరో హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ టి.వి. శ్రీనివాస్, సంగారెడ్డి వైద్యకళాశాల ప్రిన్సిపాల్, సీనియర్ న్యూరోసర్జన్ డాక్టర్ జి. ప్రకాష్ రావు, టీఎన్ఎస్ఎస్ అధ్యక్షుడు డాక్టర్ జి.సత్యనారాయణ పాల్గొని తమ అమూల్యమైన అభిప్రాయాలు వెల్లడించారు.

# నిశ్శబ్దంగా పెరుగుతున్న కిడ్నీ వ్యాధి

**-తెలియకపోతే ప్రమాదం తెలిస్తే నివారణ -అవగాహన కోసం కిమ్స్ గౌచ్చిబౌలి ఆధ్వర్యంలో సైక్లోథాన్**





హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి:కిడ్నీ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కిమ్స్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ సీఎండీ డా. భాస్కర్ రావు కిమ్స్ హాస్పిటల్స్ గౌచ్చిబౌలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సైక్లోథాన్ ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మారుతున్న జీవన శైలిలో భాగంగా అనేక రకాలైన సమస్యలు వస్తున్నాయి

ఈ మధ్య చిన్నపిల్లల్లో కూడా షుగర్ వ్యాధి వస్తుందన్నారు.ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా హెల్త్ చెకప్ చేయించుకోవలన్నారు. గౌచ్చిబౌలి డాక్టర్ శ్రీకాంత్ బత్తిని, సీనియర్ కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్, కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ ఫిజీషియన్ మాట్లాడుతూ, పాలీసిస్టిక్ కిడ్నీ డిసీజ్ (పీకేడీ)అనేది ఒక జన్యుపరమైన కిడ్నీ వ్యాధి. ఇది ప్రతి వెయ్యి మందిలో ఒకరికి వచ్చే అవకాశం ఉంది. ఈ వ్యాధిలో కిడ్నీల్లో అనేక చిన్న చిన్న ద్రవంతో నిండిన సంచులు (సిస్టులు)ఏర్పడి, కాలక్రమేణా కిడ్నీల పరిమాణం పెరిగి, వాటి సహజమైన పనితీరును దెబ్బతీస్తాయి. గుర్తించకపోతే, ఇది కిడ్నీ ఫెయిల్యూర్‌కు దారితీయవచ్చు. నిశ్శబ్దంగా ఈ వ్యాధి పెరిగిపోతుంద న్నారు. దీనిపై ప్రజల్లో అవగాహన రావాల్సిన అవసరం ఉందన్నారు. పీకేడీ వల్ల అధిక రక్తపోటు, తరచూ మూత్రనాళ ఇన్ఫెక్షన్లు, కడుపు లేదా వెన్ను నొప్పి, లివర్ లో సిస్టులు, కిడ్నీ పనితీరు క్రమంగా తగ్గిపోవడం వంటి సమస్యలు వస్తాయని తెలిపారు. దీనిలో ఆటోసోమల్ డామినెంట్ పీకేడీ అంటే ఎక్కువగా పెద్దలలో కనిపించే రకం. కుటుంబ చరిత్ర ఉన్నవారిలో ఈ వ్యాధి వచ్చే అవకాశం ఎక్కువ ఉంటుంది. అలాగే ఆటోసోమల్ రిసెసివ్ పీకేడీ చాలా అరుదైనది. శిశు వు లు లేదా చిన్న పిల్లలలో కనిపిస్తుంది. ఈ వ్యాధి తెలియకపోతే చాలా ప్రమదానాకి గురవుతాము, ఒక వేళా తెలిస్తే నివారణ చేయవచ్చన్నారు. ఈ వ్యాధి కిడ్నీలనే కాకుండా లివర్, గుండె కవాటాలు, ప్రేగులను, మెదడులోని రక్తానాళాల పై ప్రభావం చూపుతుంది. దీనితో మెదడులోని రక్తనాళలు పగిలే పోయే ప్రమాదం ఉంటుంది.ఈ వ్యాధి ఉన్న కుటుంబాలకోసం ప్రత్యేకమైన పీకేడీ క్లినిక్ ను దేశంలో మొదటిసారిగా కిమ్స్ గచ్చిబౌలితో మొదలుపెట్టాం. జన్యుపరమైన వ్యాధి అయినప్పటికీ , ఆధునిక సంతానోత్పత్తి విధానాలతో దీనిని తర్వాతి తరానికి సంక్రమించకుండా ఆపవచ్చు అని తెలిపారు. ఈ వ్యాధిని పురోగతిని తగ్గించడానికి ఉత్తమమైన మందులు కూడా కిమ్స్ గచ్చిబౌలి లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ముందు తరకాలకు వ్యాపించకుండా అరికట్టవచ్చాన్నారు. దీనికోసం ప్రజల్లో అవగాహన పెంచడానికి హైదరాబాద్ సైక్లిస్ట్ గ్రూప్ సహాకారంతో కిమ్స్ హాస్పిటల్ గచ్చిబౌలి ఆధ్వర్యంలో ఈ సైక్లోథాన్ నిర్వహించామన్నారు. డా. అంకిత చావ్లా, అసోసియేట్ మెడికల్ డైరెక్టర్, కిమ్స్ హాస్పిటల్స్, గచ్చిబౌలి మాట్లాడుతూ, ఆసియాలో తొలి పాలిసిస్టిక్ కిడ్నీ డిసీజ్ (పీకేడీ) క్లినిక్‌గా కిమ్స్ హాస్పిటల్స్ సమాజంలో అవగాహన పెంపొందించేందుకు తమ వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. . సైక్లోథాన్ కిమ్స్ హాస్పిటల్స్, గచ్చిబౌలి నుంచి ఖాజాగూడ ఓఆర్ఆర్ జంక్షన్ వరకు సాగింది. ఈ కార్యక్రమంలో, గచ్చిబౌలి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా. ఆదర్శ్ అన్నపురెడ్డి, మిస్టర్ గుంజన్ యూవీ (సీఓఓ, కిమ్స్ హాస్పిటల్స్, గచ్చిబౌలి), నెఫ్రాలజిస్ట్ డా. స్వర్ణలత, సీనియర్ నెఫ్రాలజిస్ట్ డా. శ్రీనివాస్ బొప్పరాజు ,డా. ప్రసన్న తో పాటు ప్రముఖ వైద్యులు, హైదరాబాద్ సైక్లిస్ట్స్ గ్రూప్ సభ్యులు కిమ్స్ హాస్పిటల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# సి.ఎం. రేవంత్‌రెడ్డి–రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిల ఇరిగేషన ప్రజెంటేషన్ ముమ్మాటికి కరెక్ట్

## –టి.పి.సి.సి. వర్కింగ్ ప్రెసిండెంట్ జగ్గారెడ్డి..



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః సి.ఎం. రేవంత్‌రెడ్డి,రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలు సమర్పించిన ఇరిగేషన్ ప్రజెంటేషన్ ముమ్మాటికి నిజమేనని,కె.సి.ఆర్. తోలు తీస్తానంటే,రేవంత్‌కూడా నీ నాలుక కోస్తా అనడంలో ఏలాంటి తప్పులేదని టి.పి.సి.సి. వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఘాటుగా విమర్శించారు. ఆదివారం గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జగ్గారెడ్డి మాట్లాడుతూ బి.ఆర్.ఎస్. అధికారంలో ఉన్నప్పుడు ఆంద్రోళ్ళ నీళ్ళ దోపిడి గుర్తుకు రాదుగాని,బిఆర్ఎస్ ప్రతిపక్షంలో ఉంటే ఆంద్రోళ్ళ దోపిడి గురించి గుర్తుకు వచ్చిందా! అని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబు హాయంలో కె.సి.ఆర్. మంత్రిగా ఉన్నప్పుడు ఆంద్రోళ్ళ పంచాయతీలేదని, కె.సి.ఆర్. సి.ఎం.గా ఉన్నప్పుడుకూడా ఆంద్రోళ్ళ పంచాయతీలేదని, కె.సి.ఆర్. ప్రతిపక్షంలో ఉన్నప్పుడే ఆంద్రోళ్ళ పంచాయతీ తెరమీదకు వస్తోందని ఇందులో మతలబు ఏంటని ఆయన ప్రశ్నించారు. సి.ఎం.గా కె.సి.ఆర్.,చంద్రబాబు కలిస్తే తప్పులేదు, కె.సి.ఆర్.–జగన్ హోదాలో కలిస్తే తప్పులేదు,కాని చంద్రబాబు–రేవంత్‌రెడ్డి హోదాలో ఇద్దరు కలిస్తే తప్పా,దీనికి జవాబు చెప్పాలని ఆయన సవాల్ విసిరారు. అధికారంలో ఉంటే ఆంద్రోళ్ళ కాలుకు ముళ్లు గుచ్చుకుంటే నోటి పన్నుతో తీస్తా అంటావ్,ప్రతిపక్షంలో ఉంటే కాళ్లు విరగ్గొడతా అంటావ్ ఇదే నీ రాజకీయమా అంటూ జగ్గారెడ్డి ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో కట్టిన మంజీరా–సింగూరు ప్రాజెక్టుల నీళ్లు తాగే కె.సి.ఆర్.,హరీష్‌రావులు బాగా పెరిగారని ఈ చరిత్రను వారు మర్చిపోవద్దని ఆయన ఏద్దేవా చేశారు. రూ.7600కోట్లు ఖర్చు పెడితే కృష్ణా నదిపై కల్వకుర్తి,భీవమా,నెట్టెంపాడు,కోయిల్‌సాగర్ ప్రాజెక్టులు పూర్తి అయ్యేవని, అప్పుడేందుకు ఈ ప్రాజెక్టులను పూర్తి చేయలేదని ఆయన ప్రశ్నించారు. అప్పట్లో ప్రాజెక్టుల గురించి అసెంబ్లీలో ప్రశ్నించిన కోమట్టిరెడ్డి ,సంపత్‌లను సభనుంచి సస్పెండ్ చేపించావని,రాజగోపాల్‌రెడ్డి,ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలు దీని గురించి మాట్లాడేందుకు కనీసం వారికి మైక్‌కూడా ఇవ్వలేని ఘన చరిత్ర బి.ఆర్.ఎస్. నేతలదేఅని ఆయన విమర్శించారు. మేము వంద ప్రాజెక్టులు కట్టి ఒక్కసారికూడ చెప్పుకోలేదని, మీరు ఒక్క ప్రాజెక్టుకట్టి వంద సార్లు డప్పు కొట్టుకున్న చరిత్ర బి.ఆర్.ఎస్‌దేనని ఆయన చెప్పారు. మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి పాదయాత్ర చేసిన ఉచిత కరెంటు హామీ ఇచ్చారని, అప్పట్లో పార్టీ అధ్యక్షులు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ నేతృత్వంలో సి.ఎం. అయిన రాజశేఖర్‌రెడ్డి ఉచిత కరెంట్‌పై మొదటి సంతకం చేశారని, దీంతో బీడు భూములుకూడా ఎంతో పచ్చగా దర్శనమిచ్చాయని, ఇది అసలైన కాంగ్రెస్ పార్టీ చరిత్రఅని ఆయన వర్ణించారు. కాళేశ్వరం వల్లనే తెలంగాణ ప్రజలు నీళ్లు తాగుతున్నారని,స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి కాంగ్రెస్ పార్టీ ఏమి చేయలేదని హరీష్‌రావు చెప్పడం ఆయన అవివేకానికి నిదర్శనమని, మంజీరా, సింగూరు ప్రాజెక్టులు ఏవరు కట్టారని, ఈ రెడు ప్రాజెక్టులు హైదరాబాద్ జంట నగరాల ప్రజల దాహార్తిని తీర్చేందుకు కట్టారని,మంజీరా నీళ్లు నగరానికి వచ్చినప్పుడు కె.సి.ఆర్. హైదరాబాద్‌లోనే ఉన్నాడని,అప్పట్లో హరీష్‌రావు చిన్నోడని ఏదురు ప్రశ్న వేశారు. హరీష్‌రావు చెప్పిన కూడికలు,తీసివేతలు ఏవరికి అర్థం అవుతాయని, మంజీరా–సింగూరు నీళ్లు తాగే కె.సి.ఆర్.,హరీష్‌రావులు పెద్దవాళ్లు అయ్యారని,నేడు కాంగ్రెస్ పార్టీనే తిడుతున్నారని,వారికి ఇది తగదన్నారు. నీళ్ళ దోపిడి అన్నందుకే కె.సి.ఆర్. పదేళ్లు సి.ఎం. అయ్యాడని, కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో కట్టిన ప్రాజెక్టు నీళ్లు తాగి పెద్దయిన మీరు,కాంగ్రెస్ పార్టీమీదే తప్పుడు ప్రచారం చేయడం తగదన్నారు. కల్వకుర్తి,నెట్టెంపాడు,భీమా పనులను 90శాతం పూర్తి చేసి,మిగిలిన 10శాతం పనులు పూర్తి చేయమని కె.సి.ఆర్.ను అడిగితే కె.సి.ఆర్. అప్పట్లో ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. జి.హెచ్.ఎం.సి. ఏన్నికలు వచ్చినప్పుడు కాలుకు ముళ్లు గుచ్చుకుంటే,నోటి పన్నుతో తీస్తానని ఆంద్రోళ్లను పొగిడింది మీరే,నేడు మళ్ళి ఆంద్రోళ్లను తిడుతున్నది మీరయినందున,ఇద్దరు సి.ఎం.లు మాట్లాడుకుంటే తప్పేంది అని ఆయన ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి,టి.డి.పి.నుంచి వస్తే, కె.సి.ఆర్. టి.డి.పి.నుంచి రాలేదా?,హరీష్‌రావు టిడిపి పార్టీ కాదా, తెలంగాణ ఉధ్యమం జరుగుతున్నప్పుడు టి.డి.పి.,బి.ఆర్.ఎస ఏందుకు పొత్తు పెట్టుకున్నారని, ఏ.పి. సి.ఎం. చంద్రబాబుతో రేవంత్‌రెడ్డి మాట్లాడితే తప్పేంటి అని ఆయన అన్నారు. ఆంద్రోళ్లు తెలంగాణ మధ్య కుంపటి పెట్టె పనిలో ఉన్నప్పుడు హరీష్, వై.ఎస్. జనగర్,కె.సి.ఆర్.లు ఏందుకు కూర్చున్నారని, నువ్వు,కె.సి.ఆర్.,కె .టి.ఆర్. ప్రగతి భవన్‌లో మీటింగ్ పెట్టలేదా అని ఆయన ప్రశ్నించారు. మీరు మాట్లాడితే తప్పులేదు,రేవంత్‌రెడ్డి మాట్లాడితే తప్పా, ఈ విషయంలో హరీష్‌రావు తగిన సమాధానం చెప్పాలన్నారు.

నేడు హరీష్‌రావు చెప్పినవన్ని దొంగ లేక్కలు,దొంగ మాటలని, నీకు, నీ మామకి చంద్రబాబు పదవి ఇవ్వకపోయేసరికి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు గుర్తుకు వచ్చిందని, చిన్న రాష్ట్రాలతో ఉపయోగం లేదని, గతంలో అసెంబ్లీలో స్వయంగా కె.సి.ఆర్. చెప్పలేదా అని జగ్గారెడ్డి ప్రశ్నించారు.

# మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నాం : ఎమ్మెల్యే గాంధీ






శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీ సి–బ్లాక్‌లో నూతనంగా నిర్మించిన కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ,కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్,ఉప్పలపాటి శ్రీకాంత్ లతో కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ఈ కార్యాలయాన్ని కాలనీ సంక్షేమం, అభివృద్ధి కోసం చక్కగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమావేశాలు, సభలు, చిన్న చిన్న ఫంక్షన్ లు , జన్మదిన వేడుకలు నిర్వహించుకునేందుకు అనువుగా ఈ కార్యాలయాన్ని నిర్మించడం అభినందనీయమని పేర్కొన్నారు.కాలనీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని,అవసరమైన నిధులు కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ఏ సమస్య వచ్చినా వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. శ్రీరామ్ నగర్ సి–బ్లాక్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన ఇతర కాలనీలకు ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## సిటీ పోలీస్ కో–ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ నూతన సంవత్సర క్యాలండర్‌ను ఆవిష్కరించిన నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని శనివారం నగర పోలీస్ కమీషనర్ ఛాంబర్‌లో సిటీ పోలీస్ కో–ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ నూతన సంవత్సర క్యాలండర్‌ను నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి నల్లా శంకర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు మహ్మద్ ఆసిఫ్‌ఖాన్,జాయింట్ సెక్రెటరి సి. నవీన్‌కుమార్,కోశాధికారి జి.ఎం.ఎస్.విక్టర్,డైరెక్టర్లు ఏ.ఎస్.డి. శాంతి,ఎం. కేశవ్,డి. లక్ష్మణ్‌కుమార్, పి. వినీత్, బి. అప్పల సూరి,కో–ఆప్టేడ్ మెంబర్లు కె. జనార్ధన్‌రెడ్డి,కె. శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# శిల్పారామంలో ఆల్ ఇండియా క్రాఫ్ట్స్ మేళా....

## అలరించిన నృత్య ప్రదర్శనలు





మాదాపూర్,మేజర్ న్యూస్ : మాదాపూర్ శిల్పారామంలో నిర్వహిస్తున్న ఆల్ ఇండియా క్రాఫ్ట్స్ మేళా సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటోంది.మేళాలో భాగంగా ఏర్పాటు చేసిన చేనేత, హస్తకళా ఉత్పత్తుల ప్రదర్శన సందర్శకులతో నుంచి మంచి స్పందన లభిస్తోంది. ఆదివారం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో భాగంగా భరతనాట్యం, కూచిపూడి మరియు తమిళనాడు రాష్ట్రానికి చెందిన జానపద నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి.లండన్ నుంచి విచ్చేసిన ప్రముఖ భరతనాట్య కళాకారులు వరుణ్ శివకుమార్ ప్రదర్శనకు విశేష ఆదరణ లభించింది. అదేవిధంగా యు.ఎస్.ఏ., కాలిఫోర్నియా నుంచి వచ్చిన రాజేష్ చావళి శిష్య బృందం ప్రదర్శించిన కూచిపూడి నృత్యం ప్రేక్షకులను ఎంతగానో అలరించింది. సౌత్ జోన్ కల్చరల్ సెంటర్, తంజావూరు ఆధ్వర్యంలో వచ్చిన తమిళనాడు రాష్ట్ర జానపద నృత్య బృందం, రాజన్ నేతృత్వంలో నిర్వహించిన ప్రదర్శన ప్రేక్షకులను ఉత్సాహభరితం చేసింది.

# మౌలాలి అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలి

## నూతన డీసీ గోపాల్ రావుకు మైనంపల్లి హన్మంతరావు సూచన



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మౌలాలి సర్కిల్ పరిధిలోని అన్ని డివిజన్ ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని మల్కాజి గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. ఇటీవల మౌలాలి సర్కిల్ ఉప కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన గోపాల్ రావు ఆదివారం మర్యాద పూర్వకంగా మైనంపల్లి హన్మంతరావు నివాసానికి వెళ్లి ఆయనను కలిశారు. ఈ సందర్భంగా మైనంపల్లి హనుమంత రావు మౌలాలి సర్కిల్ లోని 5 డివిజన్ లలో నెల కొన్న సమస్యలను, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై డీసీతో విస్తృతంగా చర్చించారు. అనంతరం మైనంపల్లి మాట్లాడుతూమౌలాలి సర్కిల్ పరిధిలోని 5 డివిజన్ లకు చెందిన అధికారులు, సిబ్బంది నిరంతరం స్థానిక ప్రజ లకు అందుబాటులో ఉండాలని సూచించా రు. ఆయా డివిజన్ లలో అధికారులు నిరం తరం పర్యటిస్తూ ప్రజలను కలిసి వారి సమ స్యలను అడిగి తెలుసుకోవాలన్నారు. ప్రధా నంగా పారిశుద్ధ్యం, తాగు, వాడుక నీరు, రోడ్లు, డ్రైనేజీ తదితర సమస్యలు అధికంగా ఉంటాయని, వాటి పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆయన డీసీ గోపాల్ రావుకు సూచించారు.

సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా
ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

# అంధులకు ఆరాధ్యుడు.. లూయిస్ బ్రెయిలీ - వినయ్, వీహెచ్ పీఎస్ జిల్లా అధ్యక్షుడు



మల్కాజిగిరి,మేజర్ న్యూస్ : అంధులకు ఆరాధ్యుడు లూయిస్ బ్రెయిలీ అని వికలాంగుల హక్కుల పోరాట సమితి (వీహెచ్ పీఎస్) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు ఎన్. వినయ్ అన్నారు. ఆదివారం లూయిస్ బ్రెయిలీ 217వ జయంతి సందర్భంగా మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన కార్యక్రమం లో బ్రెయిలీ చిత్ర పటానికి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేసి పండ్లు పంచి పెట్టారు. వై. రాము, ఎస్.కీర్తి అంధులతో బ్రెయిలి చిత్ర పటానికి పూలమాల వేయించారు. అనంతరం

వినయ్ మాట్లాడుతూ..లూయిస్ బ్రెయిలి ఒక వ్యక్తి కాదు శక్తిగా ఎదిగారన్నారు. తన చిన్న తనంలో ప్రమాదవశాత్తు తన కంటి చూపు కోల్పోయిన ప్పటికి ఏ మాత్రం అధైర్య పడకుండా బ్రెయిలి స్కూల్లో చదువుకొని తానే ఒక బ్రెయిలి పుస్తకాన్ని కనిపెట్టిన గొప్ప వ్యక్తి లూయిస్ బ్రెయిలి అని కొనియాడారు. ఎన్నో అవమానాలు భరించి ఈ రోజు మన దేశంలోనే కాదు ప్రపంచంలో సైతం అతని విగ్రహాలు పెట్టి జయంతి వేడుకలు జరుపుకొనే స్థాయికి ఎదిగిన గొప్ప వ్యక్తి లూయిస్ బ్రెయిలి అన్నారు. ఈ రోజు అతను కనిపెట్టిన లిపి వల్ల ఎంతో మంది చదువుకొని విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రాణిస్తున్నారని తెలిపారు.

మీరంతా లూయిస్ బ్రెయిలి చూపిన మార్గంలో నడవాలని సూచించారు. అంధులు, దివ్యాంగుల పట్ల సమాజం జాలి చూపడమే కాకుండా, వీలైతే వారికి చేయూతనం దించాలని కోరారు. వారికి మీకు చేతనైన సహాయం చేయాలన్నారు. వారిని కించపరిచేలా మాట్లాడ కూడదని ఆయన సూచించారు. లూయిస్ బ్రెయిలి వంటి గొప్ప వ్యక్తి జయంతి వేడుకలు నిర్వహించుకోవడం తమకెంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమం లో వీహెచ్ పి ఎస్ మహిళా అధ్యక్షురాలు ఎన్.శాంతా బాయి, ఎం.విజయలక్ష్మి, జి.నర్సింహా, నాగ మణి, రజిత, బి.లక్ష్మి, హాజీరా బేగం, ఎస్ కీర్తి, బాలమణి, వరలక్ష్మి, ఆర్.రేవతి, పి. నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు

# ప్రజల మన్ననలు చూరగొంటున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు : ఎమ్మెల్యే వివేకానంద



దుండిగల్ మేజర్ న్యూస్ :నిరంతరం ప్రజల సమస్యలను అర్థం చేసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేస్తు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ప్రజల మన్ననలు చూరగొంటున్నారని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. ఆదివారం బిఆర్ఎస్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని వారి నివాసంలో జరిగిన జన్మదిన వేడుకలకు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వివేకానంద మాట్లాడుతూ ప్రజాసేవ పరమావధిగా భావిస్తూ నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మునుముందు రాజకీయరంగంలో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, మాజీ పాక్స్ డైరెక్టర్ మిద్దెల బాల్ రెడ్డి, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, నాయకులు బండ మహేందర్, జిన్నారం వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జీహెచ్ఎంసీ ఎన్నికల్లో హఫీజ్‌పేట్ డివిజన్‌లో బీజేపీ విజయం ఖాయం



హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : ప్రధాని నరేంద్ర మోదీ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని శేరిలింగంపల్లి నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ రవికుమార్ యాదవ్ అన్నారు. ఆదివారం హఫీజ్‌పేట్ డివిజన్‌లో బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ అధ్యక్షతన డివిజన్ బీజేపీ పోలింగ్ బూత్ అధ్యక్షులు,ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ బలం బూత్ స్థాయి కార్యకర్తల నుంచి వస్తుంది. ప్రతి బూత్‌ను మరింత సంస్థాగతంగా బలోపేతం చేస్తూ ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడాలి. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు సమర్థవంతంగా చేరవేయాలి. క్రమశిక్షణ, ఐక్యత, అంకితభావంతో పనిచేస్తే శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గం, హఫీజ్‌పేట్ డివిజన్‌లో రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీజేపీ విజయం ఖాయం" అని అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ, బూత్ స్థాయి కార్యకర్తలు సమిష్టి కృషితో రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో హఫీజ్‌పేట్ డివిజన్‌లో బీజేపీ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో బీజేపీ జిల్లా, డివిజన్ స్థాయి నాయకులు, వివిధ మోర్చా ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మానసిక ప్రశాంతత, ధ్యానంపై అవగాహన ఉండాలి

- ఇస్రో శాస్త్రవేత్త, పద్మశ్రీ అవార్డు గ్రహీత గాంధీ
- జీవన అనుభవాలను వెల్లడించిన డాక్టర్ కమలాకర్ రావు




హైదరాబాద్, మేజర్ న్యూస్: మైండ్ మేనేజ్మెంట్, మానసిక ప్రశాంతత, ధ్యానం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించేందుకు ఆదివారం ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు అపర్ణ లేక్ బ్రీజ్ అపార్ట్మెంట్స్, చందానగర్‌లో "మైండ్ మేనేజ్మెంట్, మానసిక ప్రశాంతత అండ్ ధ్యానం" అనే అంశంపై ప్రత్యేక సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని క్రాంతి లక్ష్మి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇస్రో శాస్త్రవేత్త, పద్మశ్రీ అవార్డు గ్రహీత గాంధీ ప్రారంభ ప్రసంగం అందించారు. ఆయన తన ప్రసంగంలో మానసిక క్రమశిక్షణ, ఏకాగ్రత మరియు ధ్యానం వ్యక్తిగత జీవితం తో పాటు వృత్తిపరమైన విజయాలకు ఎంత ముఖ్యమో వివరించారు. సదస్సులో డా. (లెఫ్టినెంట్ కర్నల్) కమలాకర్ (మెడికల్ డైరెక్టర్ , రాందేవ్ రావు హాస్పిటల్) లక్ష్మి (రేకి గ్రాండ్ మాస్టర్) పాల్గొని, తమ జీవన అనుభవాలు, ధ్యాన ప్రాధాన్యం, రోజువారీ జీవితంలో ఒత్తిడిని ఎలా ఎదుర్కోవాలో విలువైన సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారితో లక్ష్మి (రేకి గ్రాండ్ మాస్టర్) పది నిమిషాలు గైడెడ్ మెడిటేషన్ అనుభూతి చేయించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రి, సుబ్రహ్మణ్యంతో పాటు అపర్ణ లేక్ బ్రీజ్ అపార్ట్మెంట్స్ నివాసులు, రామదేవరావు హాస్పిటల్‌కు చెందిన అన్ని విభాగాల సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు పుట్టినరోజు సందర్భంగా పేదలకు దుప్పట్లు పంపిణీ



దుండిగల్ మేజర్ న్యూస్ : మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు పుట్టినరోజు వేడుకలు ఆదివారం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 295 భౌరంపేట్ డివిజన్ ఇందిరమ్మ కాలనీలో కాలనీ ప్రెసిడెంట్ కామేశ్వరరావు ఆధ్వర్యంలో భౌరంపేట్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పేదలకు, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమ నేత రాజు నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని, పార్టీ ఎదుగుదలకు ఏంతో కృషి చేశారని అన్నారు. వారు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్ వి. సురేందర్ రెడ్డి, సర్గారి ధర్మారెడ్డి, భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కాలనీ నాయకులు భూషణ్, శ్యామ్, బాబీ, దిలీప్, బాబు, ఎల్లయ్య , కోటయ్య, తిరుపతి రెడ్డి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్లు ప్రారంభం





హయత్ నగర్, మేజర్ న్యూస్ః హయత్ నగర్ డివిజన్ పరిధిలోని తిరుమల హౌసింగ్ కాలనీలో సుమారు రూ.31.40 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ఆదివారం స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్‌లో మౌలిక వసతుల అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. తాను కార్పొరేటర్‌గా బాధ్యత స్వీకరించి దాదాపు ఐదు ఏండ్లు పూర్తవుతున్న సందర్భంగా తిరుమల హౌసింగ్ కాలనీతో పాటు కట్ట మైసమ్మ కాలనీ, షిరిడి నగర్, పర్వత్ నగర్ తదితర పరిసర కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నామని తెలిపారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాలైన కట్ట మైసమ్మ కాలనీ, తిరుమల హౌసింగ్ కాలనీల్లో వరద నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు బాధ్యత స్వీకరించిన తొలి ఏడాదిలోనే వరద నిట్టి కాల నిర్మాణం చేపట్టామని గుర్తు చేశారు. ప్రస్తుతం డీలిమిటేషన్ ప్రక్రియ కొనసాగుతున్న కారణంగా అభివృద్ధి పనులకు కొంత ఆలస్యం జరుగుతోందని, అయితే ఈ ప్రక్రియకు అసెంబ్లీ ఆమోదం లభించిన నేపథ్యంలో రాబోయే మూడు నుంచి నాగు నెలల్లో గ్రేటర్ ఎన్నిక సమీపిస్తున్నాయని తెలిపారు. ఎన్నికలకు ముందే తిరుమల హౌసింగ్ కాలనీలో మిగిలి ఉన్న వీధుల్లో కూడా సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టేందుకు అవసరమైన చర్య తీసుకుంటానని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పర్వతం మల్లారెడ్డి, కాలనీ అధ్యక్షు మాలవత్ దేవోజీ నాయక్, ప్రధాన కార్యదర్శి మాదగోని రమేష్ గౌడ్, వీరస్వామి, కోలా శ్రీనివాస్, వీరభద్ర రెడ్డి, పర్వతం శ్రీనివాస చారి, శ్రీనివాసు, శ్రీనివాస్ నాయక్, వెంకటేశం గౌడ్, పుల్లారావు, రాజశేఖర్ రెడ్డి, వంశీ, లింగం, యాదగిరి, సిద్ధయ్య తదితర కాలనీవాసు పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల శ్రమదానం




హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ఎన్ఎస్-ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో పసుమాముల, కళానగర్ గ్రామాల్లో శీతాకాల శిబిరంలో భాగంగా ఆదివారం శ్రమదానం, పోటీ పరీక్షల పై అవగాహన సదస్సు నిర్వహించారు. యూనిట్ వన్ వాలంటీర్లు జెడ్పి హైస్కూల్లో, యూనిట్టు వాలంటీర్లు ప్రాథమిక పాఠశాలలో శ్రమదానం నిర్వహించి చెత్తాచెదారాన్ని తొలగించారు. మధ్యాహ్న భోజన విరామ సమయం తర్వాత లైబ్రేరియన్ ఈ లైబ్రరీ తెలంగాణ ఫౌండర్ డా.ఏ దుర్గాప్రసాద్ శిబిరాన్ని సందర్శించారు. అనంతరం స్థానిక యూత్ కు పోటీ పరీక్షలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు యాదగిరి రెడ్డి, శారదా దేవి, వాలంటీర్లు తదితరు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
సోమవారం
5 జనవరి 2026

# అంతర్ రాష్ట్ర దృష్టి మళ్ళించి నేరాలకు పాల్పడే నిందితులను పట్టుకున్న మెహిదీపట్నం పోలీసులు....



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃవివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో వృద్దుల దృష్టిని మళ్ళించి చోరీలకు పాల్పడుతున్న నలుగురు అంతర్ రాష్ట్ర నిందితుల ముఠాను మెహిదీపట్నం పోలీసులు అరెస్టుచేసి,వారివద్దనుంచి రూ.52వేల నగదు,వివిధ బ్యాంకులకు సంబంధించి 89 ఏ.టి.ఎం. కార్డులు,మూడు సెల్‌పోన్లు,ఆటోను స్వాధీనం చేసుకున్నట్లు సౌత్ వెస్ట్ జోన్ డి.సి.పి. జి. చంద్రమోహన్ తెలిపారు. శనివారం మెహిదీపట్నం పోలీస్ స్టేషన్‌లో అదనపు డి.సి.పి. కృష్ణా గౌడ్,ఆసిఫ్‌నగర్ డివిజన్ ఏ.సి.పి. కిషన్‌కుమార్,ఇన్‌స్పెక్టర్లతోకల్సి విలేకరుల సమావేశంలో అంతర్ రాష్ట్ర ఘరానా దొంగల అరెస్టుకు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించారు. హర్యానా రాష్ట్రానికి చెందిన ప్రధాన నిందితుడు అమీర్ సుహెల్ అమీర్ సోహెల్ (24),ముబారిక్ (26),ముస్తకీమ్ (25),ఉత్తర్ ప్రదేశ్ కాన్పూర్‌కు చెందిన మహ్మద్ అమేర్ (33)లుకల్సి అమాయకుల దృష్టిని మళ్ళించి, చాకచక్యంగా చోరీలకు పాల్పడుతూ తప్పించుకుని తిరుగుతున్నారు. ఈ నలుగురు నిందితులు ప్రత్యేకంగా ఏ.టి.ఎం.లవద్ద చదువురాని వారికి,వృద్దులకు సహకరించినట్లుగా నటిస్తూ,వారి దృష్టిని మళ్ళించి, చోరీలకు పాల్పడేవారని ఆయన తెలిపారు. గత నెల 28వ తేదిన మల్లేపల్లి చౌరస్తావద్దగల ఎస్.బి.ఐ. ఏటిఎం కేంద్రంవద్ద ఈ ఘరానా నిందితులు బ్యాంక్ ఖాతాలో డబ్బులు చెక్ చేసేందుకు వచ్చిన ఇద్దరు నిందితులు అనుమానస్పదంగా తమ పోలీసులకు కనిపించడంతో ,వారిద్దరిని పట్టుకుని ।ప్రశ్నించగా, చేసిన నేరాలను పోలీసులముందు ఒప్పుకున్నట్లు ఆయన తెలిపారు. ఎంతో చాకచక్యంగా నలుగురు నిందితులను అరెస్టు చేసి,వారివద్దనుంచి నగదు,ఏ.టి.ఎం. కార్డులను,ఆటోను స్వాధీనం చేసుకున్నట్లు డి.సి.పి. తెలిపారు. ఈ కేసును ఎంతో సీరియస్‌గా తీసుకుని ఛేధించడంలో ఎంతో కీలక పాత్రను పోషించిన ఆసిఫ్‌నగర్ డివిజన్ ఏ.సి.పి. కిషన్‌కుమార్, ఇన్‌స్పెక్టర్,డి.ఐ. ఎన్. రాంబాబు,డి.ఎస్.ఐ. ఎస్. సాయికిరణ్,క్రైమ్ స్టాఫ్‌కు తగిన పారితోషికంను అందజేస్తామని డి.సి.పి. జి. చంద్రమోహన్ తెలిపారు.

# అభివృద్ధి పను ప్రారంభం



హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ డివిజన్ పరిధిలోని సిద్ధి వినాయక కాలనీలో దశలవారీగా సుమారు రూ. కోటి 84 లక్షల వ్యయంతో చేపట్టిన సిసి రోడ్లు, భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ కళ్యాణ్ నవజీవన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానని, ఆయా కాలనీలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను త్వరలోనే పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్, సీనియర్ నాయకు గుంటూరు వెంకటేష్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్య ఉగాది ఎల్లప్ప, డివిజన్ అధ్యక్షుడు గంగానే శ్రీనివాస్, నాయకు తదితరు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల కు మోసం చేస్తే పరాభవం తప్పదు

- ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలని రిలే నిరాహార దీక్షలు
- ఉద్యమకారుల పక్షాన నిలబడ్డ బిజెపి నేతలకు ధన్యవాదాలు
- ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాసరావు



హైదరాబాద్, మేజర్ న్యూస్: తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్. ఛీమ శ్రీనివాస్ రావు పిలుపు మెరకు ఆదివారం మల్కాజ్ గిరి నియోజకవర్గం పరిధిలోని అల్వాల్ ప్రొ. జయశంకర్ ప్రాంగణంలో రిలే నిరాహార దీక్ష ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల సురేందర్ రెడ్డి, మల్కాజ్ గిరి నియోజకవర్గం ఇంచార్జి పుట్నాల కృష్ణ నిర్వహణ బాధ్యత వహించిన ఈ కార్యక్రమంలో ఫోరం అధ్యక్షులు డా.చీమ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ఉద్యమకారుల ఆవేదనను, ఉద్యమకారుల ఫోరం కృషిని అసెంబ్లీలో ప్రస్తావించిన బీజేపీ పక్ష నేత నిర్మల్ శాసనసభ సభ్యులు ఏలేటి మహేశ్వర రెడ్డి కి కృతజ్ఞలు తెలిపారు. సానుకూలంగా స్పందించే టి.పి.సి.సి. అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ కూడా దన్యవాదాలు తెలియజేశారు. కానీ సానుకూల స్పందనలు కాదు ఉద్యమకారుల హామీలపై స్పష్టమైన ప్రకటన చేసి కార్యాచరణ ప్రారంభించే వరకు ఈ రిలే నిరాహార దీక్షలు రాష్ట్రవ్యాప్తంగా నిరవధికంగా జరుగుతాయని ప్రకటించారు. మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ డిల్లీ నుండి వీడియో కాల్ ద్వారా ఈ నిరాహార దీక్షకు తన సంగీభావం తెలిపారు. టియుజేఏసీ, టిపీఎస్ ఉద్యమకారులు కూడా హాజరై ఈ దీక్షకు మద్దతు తెలిపారు. దయానంద్, పుట్నాల కృష్ణ మంద శోభన్ బాబు, డోలి సుధీర్, మొకాటి రాంబాబు, కొంతం యాదిరెడ్డి, దొమ్మటి కిరణ్ కుమార్ రావు, రాజుగౌడ్, లక్ష్మణ్ యాదవ్, జగన్ యాదవ్, జ్యోతి, నస్రీన్ సుల్తానా, జ్యోతి రెడ్డి, నాగ జ్యోతి, శ్యామల, తెలంగాణ నలుమూలల నుండి వివిధ సంఘాల నాయకులు, నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

# కాలనీ కొత్త కార్యవర్గానికి శుభాకాంక్ష



హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ డివిజన్ పరిధిలోని శుభోదయం కాలనీ నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. ఆదివారం స్థానిక కార్పొరేటర్ కొత్త కార్యవర్గ సభ్యులను శాలతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్ష తెలిపారు. నూతన కార్యవర్గానికి ఎల్లప్పుడూ తన సహాయ సహకారా ఉంటాయని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాలనీ గౌరవాధ్యక్షు గీతగోని నరసింహ, శ్రీనివాస్ గౌడ్, కొత్త అధ్యక్షుడు డి గోపాల్, సంక్షేమ సంఘం సభ్య సతీష్, శ్రీనివాస్, బిజెపి నాయకు, కాలనీవాసు తదితరు పాల్గొన్నారు.

# దైవదర్శనంతో మానసిక ప్రశాంతత కలుగుతుంది : కోలన్ నీలా గోపాల్ రెడ్డి







నిజాంపేట్ మేజర్ న్యూస్ : దైవదర్శనం కోసం గుడికి వెళ్ళినప్పుడు ఆయా సానుకూల శక్తి తరంగాలు భక్తులపై ప్రసరించడం వలన పాజిటివ్ ఎనర్జీ, మానసిక ప్రశాంతత కలుగుతాయని, అందుకే దైవదర్శనం కోసం ఆలయాన్ని సందర్శించిన తర్వాత మనసుకు ప్రశాంతంగా ఉంటుందని కోలన్ నీలా గోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం ఇందిరమ్మ కాలనీ ఫేజ్ 2 శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రీ శ్రీ శ్రీ లలితా పరమేశ్వరి సమేత మహామృత్యుంజయేశ్వర, స్కంద సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయ మండల పూజ మహోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్, శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయ చైర్మన్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రెసిడెంట్ సుబ్బారెడ్డి, సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి, ఆలయ కమిటీ ముఖ్య సభ్యులు,మాజీ మేయర్ కుటుంబ సభ్యులు, కాలనీ వాసులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వారణాసిలో కాశీ విశ్వనాధుడిని దర్శించుకున్న ప్రముఖ సంఘ సేవకురాలు సి.ఆర్. స్వరూపరాణి




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రముఖ సంఘ సేవకురాలు,మహిళా మండలి నాయకురాలు సి.ఆర్. స్వరూపారాణి ప్రత్యేకంగా వారణాసిలోని చారిత్రాత్మకమైన శ్రీకాశి విశ్వనాధుడిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీకాశి విశ్వనాధుడిని దర్శించుకున్న వారిలో విజయలక్ష్మి,సునీత, అనుసూయ,సుధారాణి,రజినీ తదితరులు ఉన్నారు.

## పార్టీ కోసం పని చేయడమే సంకల్పం

★ ఎంసీ పల్లి ఉపాధ్యక్షుడిగా గుర్రం బస్వారెడ్డి

శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జనవరి 04)ః మూడు చింతలపల్లి (ఎంసీ పల్లి) మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా గుర్రం బస్వారెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, ఏఎంసీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్ లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఎంసీ పల్లి మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడం, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అండగా నిలవడం, రాష్ట్ర ప్రభుత్వం అమలు

## పేదల ఆరోగ్య భద్రతకు సీఎం రేవంత్ రెడ్డి భరోసా

★ మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్

శామీర్ పేట, మేజర్ న్యూస్ ( జనవరి 04)ః పేదల ఆరోగ్య భద్రతకు సీఎం రేవంత్ రెడ్డి భరోసా ఇస్తున్నారని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు.మూడు చింతల పల్లి మున్సిపాలిటీ లక్ష్మాపూర్ గ్రామానికి చెందినసింగం సక్కు బాయి కి రూ. 60 వేలు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన చెక్కులను ఆదివారం లబ్ధిదారులకు అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మూడు చింతల పల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బండి జగ న్నాథం,

## సనాతన ధర్మాన్ని కాపాడెందుకు అయ్యప్ప మాలధారణ దీక్ష

★ అన్నదాన ప్రభువు వైద్యం పద్మజరమేష్ కుమార్

మోమిన్ పేట్ మేజర్ న్యూస్ (జనవరి 04)ః అయ్యప్ప స్వాములకు సేవ చేయడం నా పూర్వజన్మ సుకృతమని అన్నదాన ప్రభువు వైద్యం పద్మజ రమేష్ కుమార్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో శ్రీమాణిక్య ప్రభు మందిర్ సన్నిధానంలో నిర్వహించిన శ్రీ అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమమును గురు స్వాముల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన ప్రభువు మాట్లాడుతూ మండల కేంద్రంలో అయ్యప్ప స్వాములసంఖ్య రోజురోజుకు పెరుగుతుందని అన్నారు. ప్రతి హిందువు ప్రతి ఇంటికి ఒక రోజు రుఅయ్యప్ప మాల ధారణ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సనాతన ధర్మ పరిరక్షణ కోసం అయ్యప్ప మాల ధారణ అత్యంత అవసరమన్నారు. వచ్చే తరానికి సనాతన ధర్మాన్ని అందించడంలో భాగంగా అయ్యప్ప దీక్ష తీసుకోవడం అత్యంత శుభదాయకమన్నారు.